

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
ఆదివారం | 19 నవంబర్ 2023 | www.navatelangana.com

ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం
- రూరల్, తిరుమలాయపాలెంలో ప్రచారం



12లో...

దొరల పాలనను తరిమికొట్టాలి

- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి



12లో...

కాంగ్రెస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కను ఈ ఎన్నికలలో పలు గండాలు వెంటాడుతున్నాయి. మూడుసార్లు ప్రజలు భట్టి విక్రమార్కకు పట్టం కట్టిన ఈ 15 ఏండ్ల కాలంలో ఏనాడు ప్రజలకు అందుబాటులో లేరని స్థానికులు వాపోతున్నారు. మధిరను వదిలేసి పూర్తిగా హైదరాబాద్‌కే పరిమితం కావటం, ఎస్సీ నియోజకవర్గం నుంచి గెలిచినప్పటికీ దొర అహంకారం ప్రదర్శించడం, ప్రజా సమస్యల గురించి ఏనాడు పట్టించుకోలేదు. ప్రధానంగా ప్రతి సంవత్సరం సాగర్ నీటి సమస్యతో పంటలన్నీ ఎండిపోతున్న ఏనాడూ రైతుల కోసం పోరాడింది లేదు. దళితుల, గిరిజనుల, బలహీన వర్గాల ప్రజలు ఏదైనా సమస్యపై వెళితే గంటల కొద్ది దర్శనం దక్కకపోవడం జరుగుతోంది. ఎస్సీ నియోజకవర్గం నుంచి మల్లు భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ అగ్ర సామాజిక వర్గానికి చెందిన ఆయన సతీమణి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారు. భార్యాభర్తలు రౌడీలను, గూండాలను పెంచి పోషించడం, భట్టి విక్రమార్క వ్యవహార శైలిపై ఆ పార్టీ నాయకులలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది.



అభివృద్ధి లేదు.. అందుబాటులో ఉండడు

షాడో ఎమ్మెల్యేగా భట్టి సతీమణి..?

15 ఏండ్లలో చేసిన అభివృద్ధి శూన్యం

- తలనొప్పిగా మారిన గోవిందాపురం(ఎల్) హత్య
- కలవాలంటే గంటలకొద్దీ వేచిఉండాల్సిందే..
- హంతకులకు, రౌడీలకు భట్టి దంపతుల అండ..?
- పంటలు ఎండుతున్నా పట్టింపు లేదు..
- ప్రభుత్వంపై పదునైన విమర్శలు కరువే..
- సీఎల్‌పీ నేత భట్టిపై పెరుగుతున్న అసంతృప్తి జ్వాలలు

నవతెలంగాణ-మధిర

బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరులు తండ్రీకొడుకులైన ఉమ్మనేని బాబు, రమేష్‌లు సీపీఐ(ఎం) కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావును అతి దారుణంగా హత్య చేసిన సంఘటన నియోజకవర్గ వ్యాప్తింగా ప్రభావం చూపే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు, ప్రజల భావిస్తున్నారు. భట్టి, ఆయన సతీమణి మల్లు నందిని హంతకులను పెంచి పోషిస్తున్నారనే ప్రచారం ప్రజలలో బాగా నాటుకొని పోయిందని అనేకమంది వ్యాఖ్యానిస్తున్నారు. దీనికి తోడు మూడుసార్లు ప్రజలు పట్టం కట్టినా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడింది శూన్యమని ప్రజలు అసంతృప్తితో ఉన్నట్లు ఆయన ప్రత్యర్థి వర్గాల అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. విక్రమార్క ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఆయన సతీమణి అగ్ర సామాజిక వర్గానికి చెందిన నందిని పెత్తనం చేస్తున్నారని ప్రజలలో బలంగా నాటుకొని పోయింది. 2014, 2018 ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచినా నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని బాహటంగా ప్రజలే అంటున్నారు. సీఎం కేసీఆర్‌కు భట్టి బినామీ అంటూ నియోజకవర్గంలో ప్రచారంలో

మిగతా 11లో...

అభివృద్ధి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం



- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పుల్లయ్య
- ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర సీపీఐ(ఎం)ది : బండారు రవికుమార్
- సీపీఐ(ఎం)లోకి 100 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) నాయకులు ఎంతో మంది ప్రాణాలు సైతం త్యాగం చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి అమరవీరుల వారసత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తను ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాణాలను సైతం త్యాగం చేయటానికి సిద్ధంగా ఉన్నానని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని అశోక్ నగర్, కొత్త కాలనీ, భూపతి రావు కాలనీ, శాంతినగర్, మెడికల్ కాలనీ ప్రాంతాలలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ కొత్త కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పుల్లయ్య మాట్లాడుతూ పోలవరం

మిగతా 11లో...

నేను పోటీ చేసినంత కాలం నేనే ఎమ్మెల్యే



- కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి

ఎన్నికల ప్రచారంలో భాగంగా జీళ్ళచెర్వుకి విచ్చేసిన నాకు మీరు చూపించిన ప్రేమ, అభిమానాన్ని నా జీవితాంతం గుర్తుంచుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మాట తప్పని, మడమ తిప్పను అన్నారు. నియోజకవర్గంలో నేను పోటీ చేసినంత కాలం నేనే ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. జీళ్ళచెర్వు వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్నికి బ్రహ్మాండమైన రోడ్డుకు కోటిన్నరతో నా సొంతంగా నిర్మిస్తున్నానని చెప్పారు. జీళ్ళచెర్వు గ్రామంలో శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికిచెందిన పలు కుటుంబాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ పాల్గొన్నారు.



సండ్రను గెలిపించండి... అభివృద్ధిని కొనసాగించండి

- విజ్ఞతగల సత్తుపల్లి ప్రజలు ఆలోచన చేయండి
- ప్రచారంలో సండ్ర సతీమణి మహాలక్ష్మి



నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రూ.125 కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందని, ఈ అభివృద్ధి ఇంతటితో ఆగకుండా ఉండాలంటే బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేసి అత్యధిక ఓట్ల మెజారిటీలో గెలిపించాలని సండ్ర సతీమణి మహాలక్ష్మి కోరారు. 23వ వార్డు పరిధిలోని పలు వీధుల్లో ఆమె గులాబీ శ్రేణులతో కలిసి కరపత్రాలు పంచుకుంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నాలుగేండ్ల కాలంలో సత్తుపల్లి 100రెట్లు అభివృద్ధి చెందిందన్నారు. ఒకటి అర తప్ప దాదాపు సిమెంట్ రోడ్డులేని వీధి ఎక్కడా కనపడదన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరిగి ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. పలు సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు 80శాతం వరకు పూర్తయ్యాయన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం అందితీరుతుందని మహాలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, ఆత్మ ఛైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, కౌన్సిలర్లు అమరవరపు విజయనిర్మల, మేకల భవాని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకమరాజు, అమరవరపు కృష్ణారావు, మానుకోట సత్యనారాయణ, బెల్లంకొండ రాము, మహిళా నాయకురాళ్లు కూసంపూడి మాధురి, రామిశెట్టి రాజేశ్వరి పాల్గొన్నారు.

పోడు నిర్బంధాలు ఆగాలంటే సీపీఐ(ఎం) గెలవాలి

ఎర్రబోడులో సీపీఐ(ఎం) శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-కారేపల్లి



పోడు రైతులకు అండగా సీపీఐ(ఎం) ఉంది అని, పోడు నిర్బాంధాలు ఆగాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించుకోవాలని శనివారం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అవకాశం వచ్చిందని పేదల కోసం జైలు కెళ్ళిన, కేసులు సైతం నెరవక పని చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించుకుందామని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు వజ్జా రామారావు, గ్రామ కార్యదర్శి కుర్సం శ్రీను, ఉపసర్పంచ్ వజా నరేష్, నాయకులు కుందనపల్లి పవన్‌కుమార్, పూనెం బాబు, పూనెం శివకృష్ణ, ఐనాల వెంకటేశ్వర్లు, బాడిశ రాఘవులు, కనికరపు వెంకన్న, బస్వా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

సండ్ర గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు



సండ్ర విజయాన్ని ఆకాంక్షిస్తూ గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలో చంద్రుపట్ల, రఘునాథ బంజర, దళితవాడలలో గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతు ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య గాయత్రి స్కూల్‌లో ఒలింపియాడ్ పరీక్ష

నవతెలంగాణ-రఘునాథపాలెం



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు రఘునాదపాలెం మండలం మంచుకొండ గ్రామంలో గల శ్రీఆదిత్య గాయత్రి స్కూల్‌లో మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ పరీక్షను శనివారం నిర్వహించారు. ఈ పరీక్షకు ఏన్కూర్, రఘునాదపాలెం, కామేపల్లి మండలాల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 685 మంది పాల్గొన్నారని సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దాసరి రమేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని కరెస్పాండంట్‌లు చిన్నం వెంకమరాజు, అమిరినేని దయానంద్, కొమ్మినేని వెంకటేశ్వరరావు సందర్శించి పరీక్ష విధానాన్ని పరిశీలించారు. యస్ఆర్ఎఫ్ సంస్థ వారు పరీక్షను అత్యాధునిక పద్ధతిలో ఓఎమ్ఆర్ పద్దతిలో నిర్వహించిన విధానాన్ని కరెస్పాండంట్‌లు, తల్లిదండ్రులు అభినందించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలంలో పోలింగ్ కేంద్రాలను వైరా, మధిర నియోజవర్గాల ఎన్నికల పరిశీలకులు కానా రామ్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో వసతులను ఆయన పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఇతర వసతులపై ఆరాతీశారు. ఒకే అవరణంలో రెండు కన్న ఎక్కువ పోలింగ్ బూత్ ఉంటే ఓటర్లు ఇబ్బందులు పడకుండా పోలింగ్ బూత్ నెంబర్లు పెద్ద అక్షరాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ స్లిప్‌లు పంచేటప్పుడే ఓటర్లకు పోలింగ్ బూత్ నెంబర్లను చెప్పాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ శాతం పెంచటానికి, ఓటర్లను చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు చేయటం, ఓటర్ల భద్రతా భావాన్ని కల్పించాలన్నారు. ఎన్నికల పరిశీలకుడి వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు,ఆర్ఐ నర్సింహరావు తదితరులుఉన్నారు.

భట్టి విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మధిర

మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు విక్రమాదిత్య, డివిజన్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రంగా హనుమంతరావు ఆధ్వర్యంలో సాయిబాబా గుడిలో ఎమ్మెల్యే విజయానికి కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి మల్లు భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని, మధిరను మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంల మొండితోక సుధాకర్, కోనదని కుమార్, రంగా శ్రీను, మునుగుటి వెంకటేశ్వర్లు, దేవిశెట్టి రంగా, రాజు, ఎర్రగుంట రమేష్, యన్నం కోటేశ్వరరావు, టీవీవీ రెడ్డి, పారుపల్లి విజయ్ కుమార్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

- కాంగ్రెస్ అభ్యర్థి మట్ట రాగమాయి



నవతెలంగాణ-వేంసూరు

కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 6 గ్యారంటీల పథకం అధికారంలోకి తీసుకొస్తుందని కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మట్ట రాగమాయి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలో గూడెం కొండగట్ల జయలక్ష్మిపురం, గూడూరు తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొని మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ అధికారం ధన బలంతో వస్తున్న వారికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మీ దీవెనలతో గెలిపిస్తే స్థానికురాలుగా మీ ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, పోట్లు వెంకటేశ్వరరావు, రావుల పుల్లారావు, రాంబాబు, బాబుజి తదితరులు పాల్గొన్నారు.

నాన్నకు ఒక్క అవకాశం ఇవ్వండి

- కమల్ రాజు తనయుడు అభ్యుదయ్



నవతెలంగాణ-చింతకాని

బీఆర్ఎస్ మధిర అభ్యర్థిగా నాన్నను గెలిపించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఆశీర్వదించాలి అని లింగాల కమల్‌రాజు తనయుడు లింగాల అభ్యుదయ్ కోరారు. శనివారం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో కమల్ రాజు తనయుడు లింగాల అభ్యుదయ్ ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యుదయ్ మాట్లాడుతూ మూడు సార్లు గెలిచిన వ్యక్తి ప్రజల్లో లేడు అని, ప్రజలను ఇప్పటికి మూడు సార్లు మోసం చేశారన్నారు. కరోన కష్ట కాలంలో సైతం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో తన తండ్రి ఉన్నారని తెలిపారు. .కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడంలో మధిర పాత్ర ఉండాలని,నాన్నకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కారు గుర్తుపై ఓటు వేసి కమల్ రాజును గెలిపిస్తే పెద్ద కొడుకులా సమస్యలు పరిష్కరిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చాట్ల సురేష్, తుడుం రాజేష్, ఎంపిటిసి భగవాన్, నాయకులు దొడ్డ ఉపేందర్, నన్నక నరసింహారావు, పట్టేటి గోపయ్య, కొల్లి బాబు, కోపూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల కులస్తులకు బీసీ ఈ వచ్చే వరకూ పోరాటం

- దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా





నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలో దూదేకుల కులస్తులకు బీసీఈ చేర్చే వరకు పోరాటం ఆగదని తెలంగాణ రాష్ట్ర నూరు భాష దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాషా అన్నారు. శనివారం ఖమ్మంలోని పెన్షనర్ భవనంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు దూదేకుల కులస్తులను ఎలక్షన్ సమయంలో వాడుకొని ఆ తర్వాత పక్కన పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది ఉన్నప్పటికీ జనాభా దామాషా ప్రకారం మాకు రావాల్సిన పదవులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూదేకుల కులస్తులకు బిసి బి నుండి బిసిఈ లోకి చేర్చేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర, జిల్లా, ఖమ్మం నగర నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ లాల్ జాన్ బాషా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సోంద్ మియా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం, జిల్లా అధ్యక్షురాలు ఖాజాబీ, ఫరీద్, జిల్లా నాయకులు షేక్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ గెలుపునకు ప్రచారం

నవతెలంగాణ-మధిర



సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మధిర మండలం రాయపట్నం గ్రామంలో శనివారం ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందా సైదులు, పాలడుగు భాస్కర్, సతీమణి పాలడుగు సునీత, తల్లి వెంకటమ్మ, మండల కమిటీ సభ్యులు వడ్రనపు మధు, చేగొండి వెంకాయమ్మ, ధనలక్ష్మి, రమాదేవి, విజయ కుమారి, గోపి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాగమయిని గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి మట్ట రాగమయి దయానంద్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో శనివారం కల్లూరు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పుల్లయ్య రోడ్డు, ఎల్లంకి ఎస్టేట్, గోపాలకుంట, తదితర వీధుల్లో కాంగ్రెస్ పార్టీ ఆర్గారంటీల కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

20న బోనకల్లులో సీపీఐ(ఎం) అభ్యర్థి భాస్కర్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-బోనకల్

సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఈ నెల 20వ తేదీన బోనకల్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు శనివారం విలేకరులు తెలిపారు. 20వ తేదీన ఉదయం 7 గంటలకు జానకిపురంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమై రాత్రి 9 గంటలకు తూటికుంట గ్రామంలో ముగుస్తుందని తెలిపారు. ఉదయం ఏడు గంటలకు జానకిపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమై వరసగా చిన్న బీరువల్లి, సీతానగరం, రాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సాగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు రామాపురంలో ప్రారంభమై వరుసగా గార్లపాడు, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం, తూటికుంట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం సాగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలలో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, సానుభూతిపరులు, మేధావులు, యువతి యువకులు పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రచార సభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌ను గద్దెదించే సమయం ఆసన్నమైంది

నవతెలంగాణ-ఖమ్మం

గత తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని, అసమర్థ బిఆర్ఎస్ ప్రభుత్వంను గద్దెదించే సమయం ఆసన్నమైందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అన్నారు. శనివారం ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయం (సంజీవరెడ్డి భవన్) లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర మీడియా ఇంచార్జ్ అనీల్ కుమార్, యడ్లపల్లి సంతోష్ మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం, 20 లక్షల రేషన్ కార్డులు తొలగించిందన్నారు. లక్షకు పైగా వలసదారులు, అసంఘటిత కార్మికుల రేషన్ కార్డులు తనిఖీ లేకుండా తొలగించారని పేర్కొన్నారు.

మూగజీవాలు మృతి

నవతెలంగాణ - అశ్వారావుపేట

ఏపీఎస్ ఆర్టీసీ బస్ ఢీకొని మూడు పాడి గేదెలు, రెండు ఆవులు మృతి చెందాయి. స్థానిక ఎస్సై పీ శ్రీకాంత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ఏపీఎస్ ఆర్టీసీ బస్సు శనివారం ప్రయాణికులతో భద్రాచలం నుంచి అశ్వారావుపేట వైపు వచ్చే క్రమంలో గ్రామ శివారు లోగల పెద్ద రైస్ మిల్ మలుపు వద్ద వేగంగా దూసుకొచ్చి అదుపుతప్పి మూగజీవాలను ఢీ కొట్టింది. మూడు పాడి గేదెలు, రెండు ఆవులు అక్కడిక్కడే మృతి చెందాయి. బస్ డ్రైవర్ బోయినపల్లి సత్యనారాయణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ములకలపల్లి

అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా శనివారం సాయిరాంపురం, గుట్టగూడెం, మూకమామిడి, మొగరాలగుప్ప, ఏర్రప్పగుంపు, గడ్డంవారీగుంపు, రంగాపురం, మొండివర్రే, కంపగూడెం, వెలకంవారిగుంపు, వేపులగడ్డ, దారావారీగుంపు, చౌటిగూడెం1, చౌటిగూడెం 2, కొబ్బరిపాడు, ఒడ్డుగూడెం, పోగల్లపల్లి, రాజుపేటకాలని, తుమ్మలకుంట, ఆనందపురం, తిమ్మంపేట, పుట్టతోగు, రాజీవ్ నగర్ కాలనీ, సుందర్ నగర్, మంగలిగుట్ట, తల్లపాయి, రింగిరెడ్డిపల్లి, ములకలపల్లిలో పర్యటిస్తూ కారు గుర్తుకు ఓటు తనను గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీలోకి జడ్పిటిసి సున్నం నాగమణి అనుచరులు మెచ్చ నాగేశ్వరావు సమక్షంలో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

నవతెలంగాణ
ఖమ్మం
ఆదివారం | నవంబర్ 19 2023 | www.navatelangana.com

ఓటరు స్లిప్పులు వంద శాతం పంపిణీ చేయాలి

తుషార్ కాంత మహంతి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



ఓటరు సమాచార స్లిప్పులు వందశాంత పంపిణీ చేయాలని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి తెలిపారు. మండలంలోని ఏదులాపురం, చిన్న వెంకటగిరి, పెద్దవెంకటగిరి, తెల్దారుపల్లి, గుదిమళ్ల గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటరు స్లిప్పుల పంపిణీని శనివారం తనిఖీ చేశారు. డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలని ఓటర్లకు అవగాహన కల్పించారు. సీ-విజిల్ యాప్ గురించి చైతన్య పరిచారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కనీస మౌళిక సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ రాజేశ్వరీ, ఏఈఆర్ఓ రామకృష్ణ ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి తరానికి సేవాతత్పరతను తెలియజేయాలి

హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్

నవతెలంగాణ-ఖమ్మం



నేటి తరానికి దానగుణం, సేవా తత్పరతను తెలియజేస్తూ, వారి ఆనందాన్ని అవసరం ఉన్న వారికి పంచే విధానాన్ని అలవాటు చేయాలనే సంకల్పంతో "జాయ్ ఆఫ్ గివింగ్" అనే ప్రోగ్రామ్‌ను "హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్" పాఠశాల నిర్వహిస్తుందని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపల్ పార్వతిరెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మంలోని ఈశ్వరాంధ్రప్రశాంతి సదనం ఓల్డేజ్ హోంలో నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతీ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వారి దోసిలి పరిమాణానికి సరిపడినంత బియ్యం, పప్పులను జమ చేసిన బియ్యంను వివిధ రకాల వస్తువులను మన వృద్ధాశ్రమం, "మెఫి " దివ్యాంగ అనాథాశ్రమం, ఈశ్వరాంధ్రప్రశాంతి సదనం ఓల్డేజ్ హోంలలో కొంతమంది పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల చేతుల మీదగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవాభావం, ఇతరులకు ఇవ్వడం ద్వారా కలిగే ఆనందాన్ని పిల్లలకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్ప్రింగ్ లీఫ్ పాఠశాల ప్రిన్సిపల్ రాజన్, హెచ్ఎమ్ ప్రీతి, ఇన్‌చార్జ్‌లను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

ఇండియా క్రికెట్ టీమ్‌కి అక్షరమాలతో శుభాకాంక్షలు

నవతెలంగాణ-మధిర



ఆదివారం ఆస్ట్రేలియాతో వరల్డ్ కప్ క్రికెట్ పోటీలలో తలపడనున్న ఇండియా టీం ఫైనల్స్‌లో కూడా విజయం సాధించి ఇండియాకి వరల్డ్ కప్ సాధించాలని కోరుతూ మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు వినూత్న రీతిలో ఇండియా అనే అక్షరమాలతో ఇండియా టీంకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, డీన్ రవీందర్‌రెడ్డి, ఉమా, స్రవంతి, నాగరాజు, పాషా, అజీమ్, రమేష్, గణేష్, శశికళ, హెప్సిబా, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో వార్షిక తనిఖీ

నవతెలంగాణ-బోనకల్

మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల గురుకుల పాఠశాలలో శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా బోధన, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డులను సబ్జెక్టు వారీగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మండల నోడల్ అధికారి దామాల పుల్లయ్య టీం లీడర్‌గా వ్యవహరించారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ఒక ఉపాధ్యాయుడు టీమ్ మెంబర్స్‌గా వ్యవహరించారు. తనిఖీలో పరిశీలించిన అంశాలను ఉపాధ్యాయుల సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాల పనితీరు బాగుందని, మరింత కృషి చేసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టు ఉపాధ్యాయులు సీతారామారావు, రమేష్ కుమార్, పుల్లారావు, శ్రీనివాసరావు, బేబీ, కమలాకర్, నాగ మహేష్, నారాయణరావు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుక్య పార్వతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా పట్టా చేయించుకున్న కాంగ్రెస్ నాయకుడు...!

- **మనోవేదనతో అనారోగ్యానికి గురై యువకుడు మృతి**
- **మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన**
- **ఈనెల 20న రిజిస్ట్రేషన్ చేసేందుకు కాంగ్రెస్ నాయకుడు అంగీకారం**
- **సమస్య పరిష్కారంతో మృతదేహం పోస్టుమార్టంకు తరలింపు**

నవతెలంగాణ-బోనకల్



మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకటేశ్వర్లుకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వారసత్వంగా కొమ్మినేని వెంకటేశ్వర్లకు 141/రు ఒక ఎకరం, 141/రు ఒక ఎకరం, 141/ఊ లో ఒక ఎకరం వ్యవసాయ భూమి ఉంది. 141/రు లో గల ఎకరం పొలాన్ని కొమ్మినేని నాగేశ్వరరావు దగ్గర వెంకటేశ్వర్లు కొనుగోలు చేశాడు. మిగిలిన రెండు ఎకరాలు వారసత్వంగా వచ్చింది. ఈ మూడు ఎకరాల వ్యవసాయ భూమిని వెంకటేశ్వర్లు అనుభవిస్తున్నాడు. 27 డిసెంబర్ 2012 వరకు వెంకటేశ్వర్లు పేరు మీదనే భూమి ఉంది. అయితే 5 ఫిబ్రవరి 2013న నుంచి లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, సర్పంచ్ భర్త నన్నక నాగేశ్వరరావు పేరుతో పట్టా అయింది. ఈ మూడు ఎకరాల వ్యవసాయ భూమికి నాగేశ్వరరావు పట్టాదారు పాస్ పుస్తకం కూడా పొందాడు. ఈ విషయం తెలిసి తండ్రి కొడుకులు వెంకటేశ్వర్లు, సైదులు ఆ రోజు నుంచి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఆర్డీవో కోర్టులో కేసు నడుస్తుండగానే నన్నక నాగేశ్వరరావుకి బోనకల్ తాసిల్దార్ కార్యాలయం అధికారులు పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం మాత్రం నన్నకు నాగేశ్వరరావు పేరుతో ఉండగా పొలం మాత్రం వెంకటేశ్వర్లు స్వాధీనంలోనే ఉంది. దీనివలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు కూడా వెంకటేశ్వర్లుకు రాకుండా నన్నక నాగేశ్వరరావుకే వస్తుంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన సైదులు గత కొంతకాలంగా మద్యానికి బానిసగా మారాడు. ఈ క్రమంలో అనారోగ్య సమస్యలు తలెత్తాయి. పరిస్థితి విషమించి



శుక్రవారం అర్ధరాత్రి సైదులు (30) మృతి చెందాడు. నాగేశ్వరరావు వల్లే తన కుమారుడు మృతి చెందాడని వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు సైదులు మృతదేహాన్ని తీసుకెళ్లి శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో నన్నకు నాగేశ్వరరావు ఇంటి ముందు ఉంచారు. బాధిత రైతులకు మద్దతుగా గ్రామస్తులందరూ నిలిచారు. నన్నక నాగేశ్వరరావు పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులతో చర్చలు జరిపారు. 20వ తేదీన కొమ్మినేని వెంకటేశ్వర్లకు నన్నక నాగేశ్వరరావు రిజిస్ట్రేషన్ చేస్తానని అంగీకరించటంతో మృతదేహాన్ని నాగేశ్వరావు ఇంటి వద్ద నుంచి కుటుంబ సభ్యులు తమ ఇంటికి తీసుకెళ్లారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యాదవ్ అమర జవాన్ల త్యాగం అజరామం

- **వారి త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకుపోవాలి**
- **యాదవ్ అమర జవాన్ల రేజింగ్లా డే**

నవతెలంగాణ-ఖమ్మం

యాదవ్ అమర జవాన్ల త్యాగం అజరామం అని, వారి త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకు పోవాలని అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, అఖిల భారత యాదవ్ మహాసభ యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని ఖమ్మంలోని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయంలో అమరులైన 114 మంది యాదవ్ అమర జవాన్లకు నివాలర్పించి, వారి త్యాగాలను స్మరించుకుంటూ రే జంగ్లా డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనీయులు చొరబాటు సమయంలో యాదవ్ అమర జవాన్లు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, త్యాగం అజరామం అన్నారు. వారి సేవలు, దేశ భక్తిని గుర్తించి, అప్పటి



కేంద్ర ప్రభుత్వం ఒక పరం వీర్ చక్ర, ఒక మహావీర్ చక్ర, 8 సేవా పతకాలను అందించి, సత్కరించిందన్నారు. అయితే అంతటి త్యాగాల గురించి, రేజింగ్లా యుద్ధం గురించి చరిత్రలో కనీసం ఒక్క పుట కూడా లేకపోవడం బాధ కలిగిస్తుందని తెలిపారు. ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించి, దేశ ప్రజలను కాపాడిన 114 మంది యాదవ్ అమర జవాన్ల చరిత్ర ఇప్పటికీ చాలా మందికి తెలియదని చెప్పారు. యాదవ్ అమర వీరుల చరిత్రని ఏ పాఠ్య పుస్తకంలోనూ చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, తగు చర్యలు తీసుకొని, యువతలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. రేజింగ్లా యుద్ధాన్ని గుర్తించి, యాదవ్ అమర జవాన్ల స్మృతియార్థం ప్రత్యేక మ్యూజియాన్ని ఏర్పాటు చేసి, రేజింగ్లా డే ను అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, అహీర్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేయాలని యాదవ్ మహాసభ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు యాదవ్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, వాకధాని కోటేశ్వరరావు యాదవ్, పొదిల సతీష్ యాదవ్, బండారు ప్రభాకర్ యాదవ్, పొదిల భూపతియాదవ్, కనకబండి విజయలక్ష్మియాదవ్, రేఖా మురళి యాదవ్, ఇమ్మడి రామారావు, రాగం బాబు యాదవ్, పంపు మురళి తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో సీసీఐ కేంద్రం ప్రారంభం

- **మద్దతు ధర అందించటానికి సీసీఐ కేంద్రాలు : సీసీఐ డీఎం**

నవతెలంగాణ-కారేపల్లి



కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాన్ని కారేపల్లిలో అధికారులు శనివారం ప్రారంభించారు. కారేపల్లిలోని లక్ష్మిప్రియకొటక్ జిన్నింగ్ మిల్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని సీసీఐ డీఎం అబ్దుల్ అలీం, ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు మద్దతు ధర అందించటానికి ప్రభుత్వం సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2 లక్షల ఎకరాల పత్తి సాగు జరిగిందని దానికి సంబంధించి 1.20 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అవుతందని అంచనా వేసినట్లు తెలిపారు. పత్తి కొనుగోలుకు సుజాతనగర్, కారేపల్లి(అప్పాయిగూడెం), నెల్లిపార బంజర, లక్ష్మిపురం గ్రామాల్లో సీసీఐ సెంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైతుకు ఎకరాకు 12 క్వింటాళ్ల కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. మధ్య దళారిలతో రైతులకు గిట్టుబాటు ధర దక్కటం లేదని, ప్రభుత్వం పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కారేపల్లిలోని సీసీఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తప్పని సరిగా తమ ఆధార్‌కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని, బ్యాంకు ఖాతాకు ఆధార్‌కార్డు లింక్ చేయించుకోవటం ద్వారా రైతుల ఖాతాలో నేరుగా జాప్యం లేకుండా పైకం పడుతుందన్నారు. వేలిముద్ర లేదా ఐరిష్, వన్‌టైం ఫాస్‌వర్డ్ ప్రమాణికంగా పత్తి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఆధార్‌కార్డుతో ఫోన్ అనుసంధానం కాని రైతుల పత్తి కొనుగోలు చేయటం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యర్ కిరణ్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ సిబ్బంది మున్నీర్, మిల్లు యాజమాని సుంకర కోటేశ్వరరావు, తుమ్మలపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ బాలోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

అభినందనలు తెలియజేసిన సర్పంచ్ కోట విజయశాంతి

నవతెలంగాణ-మధిర

ఈనెల 13, 14 తేదీల్లో మధిరలో జరిగిన జాతీయ బాలోత్సవ్‌లో ఎంపీపీ ఎస్ దెందుకూరు హెచ్‌డబ్ల్యు విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. బాలోత్సవంలో నిర్వహించబడిన నీ సత్తా చాటుకో, నీతి పద్యాలు, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ, జానపద నృత్యం, గ్రూపు డాన్స్... అన్ని విభాగాల్లో పాల్గొని విద్యార్థులు మంచి ప్రతిభ చూపి ప్రత్యేక బహుమతిని, ప్రశంసా పత్రాలను సాధించారు. పాఠశాల నాలుగో తరగతి విద్యార్థిని బంకా సుస్మిత జానపద నృత్యంతో ప్రత్యేక బహుమతిని గెలుచుకుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మధిర జాతీయ బాలోత్సవంలో ఎంపీపీ ఎస్ దెందుకూరు విద్యార్థులు ప్రతిభ చూపటం పట్ల దెందుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కె.విజయశాంతి, పాఠశాల హెచ్ఎం ఏ.వినోద్ రావు, ఎస్ఎంసి చైర్మన్ గద్దల గురవయ్య, వార్డు మెంబర్ కందుకూరి నాగబాబు, ఉపాధ్యాయులు జి.కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు చిన్నారులకు అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
05
ఖమ్మం
ఆదివారం | నవంబర్ 19, 2023 | www.navatelangana.com

ప్రచారంలో దూసుకుపోతున్న పాలడుగు

- మండలంలో భారీగా జన స్పందన
- గ్రామ గ్రామాన భాస్కర్‌కు జననీరాజనాలు

నవతెలంగాణ-ముదిగొండ



తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాలకు ఎన్నికలు ఈనెల 30న జరగనున్నాయి. ఈ దశ అసెంబ్లీ ఎన్నికలు ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీగా జరగనున్నాయి. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. మండలంలో ప్రధానంగా ఎవరికి వారే ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల ప్రచారం ఒక ఎత్తు అయితే, మరోవైపు సిపిఐ(ఎం) ఎర్రజెండా అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారంకు గ్రామ గ్రామాన జనం ఎర్రజెండాలతో అట్టహాసంగా హాజరై తన అభిమానంను చాటుకుంటున్నారు. కార్మిక, ప్రజా ఉద్యమాల నేత పాలడుగు భాస్కర్‌కు రాజకీయాలకు అతీతంగా అశేష జనం ఆదరభిమానాలు చూపిస్తూ అపూర్వ స్వాగతం పలుకుతూ జననీరాజనాలు అందిస్తున్నారు. అక్కున చేర్చుకుంటున్నారు. దీంతో ఎన్నికల ప్రచారంలో భాస్కర్ దూసుకుపోతున్నారు. కాగా మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులకు దీటైన పోటీ ఇస్తున్నాడు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులలో మల్లు భట్టి విక్రమార్క, లింగాల కమల్ రాజు పాత అభ్యర్థులే, మల్లు భట్టి విక్రమార్క మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా అభివృద్ధిని మరిచి నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటున్నాడని, ఎన్నికలు వచ్చిన సమయంలోనే ప్రజల దగ్గరకు వస్తున్నారనే విమర్శలు వినపడుతున్నాయి. మూడుసార్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదనే విమర్శలున్నాయి. మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో జనం నుండే స్పందన నామమాత్రంగా ఉండటంతో ప్రచార సభ ర్యాలీకు ధన బలంతో ప్రజలను ద్వితీయ శ్రేణి నాయకులు తీసుకొస్తున్నారని బాహాటంగానే గ్రామాలలో కనిపిస్తుంది. విక్రమార్క గెలుపు కష్టమేనని సాంకేతాలు ఓటర్ల నుండి వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజును పెంచి పోషించి గుర్తింపు తెచ్చిన ఎర్రజెండాకు ద్రోహం చేసి పార్టీలు మారి అవకాశవాదాన్ని మూట కట్టుకొని మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అవకాశవాదంగా ఉన్న అధికార పార్టీ లింగాల కమల్ రాజు ఎమ్మెల్యేగా గెలిపిస్తే, గెలిచిన పార్టీలో ఉంటాడో.. లేదో.. అనే సందేహాన్ని ఓటర్లు అభిప్రాయాలను వెళ్లబుచ్చుతున్నారు. పైగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బారాస ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత పెరిగింది. ఇట్లాంటి కిష్ట పరిస్థితుల్లో రెండు పార్టీల మీద ఉన్న వ్యతిరేకత సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు కలిసొచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మధిర నియోజకవర్గంలో ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిరలో సిపిఐ(ఎం)కు పార్టీకి అనుకూలమైన వాతావరణం కనిపిస్తుంది. ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఉత్తేజంగా పనిచేసే క్యాడర్, నాయకత్వం సిపిఐ(ఎం) సొంతం. వీరితోపాటు ఓటర్లు చూపు ఎర్రజెండా వైపు ఉన్నదని సంకేతాలు కనపడుతున్నాయి.

దేశానికే ఆదర్శం సీఎం కేసీఆర్ పాలన

అభివృద్ధి చేశా.. ఆదరించండి : బీఆర్ఎస్ ఇల్లందు అభ్యర్థి హరిప్రియ

నవతెలంగాణ-కామేపల్లి



దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగు తున్నదని, అభివృద్ధి చేశా.. ఆదరించండి అని బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి బానోత్ హరిప్రియ కోరారు. శనివారం మండలంలో నెమలి పురి, పాత లింగాల, పింజర మడుగు, బేకుల తండా, తాళ్లగూడెం, జాతిపల్లి గ్రామాలలో ఆమె విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నియోజకవర్గంలో గత 70 సంవత్స రాలుగా జరగని అభివృద్ధి ప్రస్తుతం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేశానని అన్నారు. ఇంటి ముందు అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న తనకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, ఎంపీపీ బానోత్ సునీత రాందాస్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, బట్టు శంకర్, రాందాస్, భాస్కర్ నాయక్, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గుడే సూర్యం, కాకర్ల వెంకటేశ్వర్లు, గండమాల చందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వైరాటౌన్



సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు భూక్యా వీరభద్రం సతీమణి భూక్యా విజయతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. శు క్రవారం వైరా పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పారుపల్లి కృష్ణారావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, మాదినేని రజినీ, దేవబత్తిని లక్ష్మీతులసి, కనసాని మల్లిక, రుద్రాక్షుల నర్సింహాచారి, దేవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం శిబిరం విజయవంతం

నవతెలంగాణ-వైరాటౌన్



మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి యువత స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతో సహ మొత్తం 40 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, కంబంపాటి సత్యనారాయణ, మాదినేని నాగరాణి, షేక్ ఆసీఫ్, మల్లు మధులత, గుత్తికొండ వినోద్, కంచర్ల వీణాకుమారి, తాటిపల్లి సుధీర్, పులి నరేష్, శివకోటి విశ్వా, గరిడేపల్లి సాయి, ప్రశాంత్, రఘు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లలో ఐదు తరాలకు ఉపయోగపడే అభివృద్ధి

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలో ఐదేండ్లలో ఐదు తరాలకు ఉపయోగపడే అభివృద్ధి చేశానని, ఈ అభివృద్ధిని కొనసాగించేందుకు నాకు మరో అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఖమ్మంలోని శ్రీరామ్ హిల్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీరామ్ హిల్స్‌కు రావాలంటే జడ్పీ సెంటర్ నుండి ఐదు నిమిషాల్లో వచ్చేస్తున్నారని, ఇక్కడ మీరు అజయ్ అన్న చేసిన అభివృద్ధిని గమనించాలని అన్నారు. అవకాశవాద రాజకీయ నాయకులను మీరు నమ్మొద్దు అన్నారు. మీ అజయ్ అన్న మీకు అన్నింటా తోడు ఉంటాడని, కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

పువ్వాడ జయశ్రీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 9వ డివిజన్ రోటరీ నగర్‌లో పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ అజయ్ కుమార్ వదిన పువ్వాడ జయశ్రీ, వారి కోడలు సాయి శిరిణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు ఎలా ఉండేది ఖమ్మం.. నేడు ఎలా ఉంది ఖమ్మం ప్రజలు గమనించి అభివృద్ధిని కొనసాగిస్తున్న అజయ్‌ని గెలిపించాలని కోరారు. ఖమ్మంలో ప్రతి డివిజన్‌లో ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందించారని, కోట్ల రూపాయల నిధులు ఖమ్మంకు తీసుకొచ్చి నగర స్వరూపాన్ని మార్చేశారని, మీ సహకారంతో మరింత అభివృద్ధి చేయాలంటే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, నాయకురాలు గుండపనేని జయ, బానోతు ప్రమీల, బండ్ల రుక్మిణి, జయారెడ్డి, పొదిల నాగరాజు, బండ్ల నరసింహారావు, మందడపు కృష్ణారావు, గోగుల వీరయ్య, రమణ, లక్ష్మణ్, కృష్ణ, వరిటాల రవి, అమనబోయిన ఉదయ్, మాచర్ల వృధ్వి, విజయ్, విశాల్, మాధవ్, ఫహీమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం

ఎన్నికల ప్రచార సభలో మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-ముదిగొండ

రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా బొక్కిన నిరంకుశ కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడో దశ మండలంలోని న్యూలక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగుపల్లి, ముత్తారం, వనంవారికిష్టాపురం, వల్లాపురం, అమ్మపేట, కమలాపురం గ్రామాల్లో శనివారం భట్టి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే రాష్ట్ర సంపదను లూటీ చేసిన కల్వకుంట్ల కుటుంబం నుండి కక్కిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ, వైఎస్ఆర్ టిపి, సీపీఐ శ్రేణులు మల్లు భట్టి విక్రమార్కకు మద్దతు ప్రకటించాయి. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శులు పందిరి అంజయ్య, సిహెచ్ ఎల్లయ్య, పసుపులేటి దేవేంద్రం, న్యూలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ వాగదాని కన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

మండలంలోని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం సందర్భంగా న్యూలక్ష్మీపురం, ఖానాపురం గ్రామాలకు చెందిన పలు పార్టీల కార్యకర్తలతో పాటు, పండ్రేగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఉయ్యాల లక్ష్మీసాంబయ్య భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖానాపురం గ్రామ ఉపసర్పంచ్ పోకల బాబు, బుజ్జి శ్రీను, ఎస్డి రఫీ, పి.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండని భట్టి విక్రమార్క అవసరమా..?

ఆలోచించి నిర్ణయం తీసుకోండి...

కమల్‌రాజ్‌ని గెలిపించండి

ఎంపీ నామా నాగేశ్వరరావు

నవతెలంగాణ - బోనకల్



గతంలో మూడుసార్లు మధిర ఎమ్మెల్యేగా ప్రజలు మల్లు భట్టి విక్రమార్కకు పట్టం కట్టినా ఏనాడూ ప్రజలకు అందుబాటులో లేరని, ఈసారి ఆయన మాయ మోసపు మాటలు నమ్మొద్దని, ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజును గెలిపించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు మధిర నియోజకవర్గ ఓటర్లను కోరారు. మండల పరిధిలోని రావినూతలలో లింగాల కమలరాజు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం రాత్రి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓడినా ఐదేళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ మీ కష్టాల్లో పాలు పంచుకుంటున్న లింగాల కమల్ రాజును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కమల్‌రాజు ప్రజలకు ఏ ఆపదొచ్చినా.. అవసరమొచ్చినా మీలో ఒకడిగా ఉంటున్నారన్నారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం అయ్యేది కేసీఆరేనని నామ అన్నారు. కార్యక్రమంలో అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఆ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబాలకు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

చింతకాని : కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లనుఅభ్యర్థించారు శనివారం చింతకాని మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కెసిఆర్ సహకారంతోనే చింతకాని మండలం వ్యాప్తంగా అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నమన్నారు. దళిత కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమేనని చింతకాని మండలం మొత్తం ప్రతి కుటుంబానికి దళిత బంధు అందించిన కేసీఆర్ కారు గుర్తుకు ఓటేసి అండగా నిలవాలని కోరారు. అద్భుతమైన సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేసి ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, మండల కార్యదర్శి వెంకట రామారావు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కందాల దీపిక ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నేలకొండపల్లి

టిఆర్ఎస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కూతురు కందాల దీపిక శనివారం మండలంలోని శంకరగిరితండా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల కరపత్రాన్ని చూపిస్తూ మేనిఫెస్టోని వివరిస్తూ ప్రతి ఒక్కరి అభివృద్ధి లక్ష్యంగా మన ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి కష్టపడుతున్నారన్నారు. కందాల ఉపేందర్ రెడ్డిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరు శాంతకుమారి, రైతుబంధు సమావేశం మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, ఎన్నబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సండ్ర, బండి, సంభాని ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండల ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, ఎంపీ బండి పార్థసారరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ శనివారం పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, 11 సార్లు అధికారం ఇచ్చిన చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసి చూపిచ్చిందన్నారు నూతనకల్, గూడూరు ,ముద్వ గూడూరు, వెంకటరాముని తండా, రామచంద్రాపురం, బిల్లు పాడు, కొత్త వెంకటగిరి, అంజనాపురం, తెలగారం గోపాలపేట, అన్నారుగూడెం, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ధూపాటి భద్రరాజు, వీర మోహన్‌రెడ్డి, డి.వెంకట్ లాల్ ,తూము శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, దూదిపాళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



దుగ్గి కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-కామేపల్లి

ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపిద్దాం..ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. శనివారం కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచారాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. ఇల్లందు అసెంబ్లీకి సీపీఐ(ఎం) తరపున జిల్లా కమిటీ సభ్యులు కృష్ణను సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టుకోవడం జరిగిందన్నారు.

నీతి నిజాయితీకి కట్టుబడే వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. రోజుకు ఒక పూటకు ఒక పార్టీ మారేవారికి బుద్ధి చెప్పి నీతి నిజాయితీగా కట్టుబడే ఉన్న అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూర్జువ పార్టీలకు బుద్ధి చెప్పి నిజాయితీగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి దుగ్గి కృష్ణ, సీపీఐ(ఎం) కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, గుండా వెంకటరెడ్డి, వింజం నాగభూషణం, గుండా వెంకటరెడ్డి, కాటినేని కృష్ణ మూర్తి, బాదావతు శ్రీను, అడప ఉపేందర్, ఉపతల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి చేసిన అభివృద్ధి శూన్యం

- వాళ్లు డబ్బులను నమ్ముకున్నారు.. మేము ప్రజలను నమ్ముకున్నాం
- ప్రజా సమస్యలపై ఉద్యమించే పాలడుగు భాస్కర్‌ని గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు



నవతెలంగాణ-ఎర్రుపాలెం

మూడు పర్యాయాలు మధిర శాసనసభ్యులుగా ఎన్నిక కాబడి అభివృద్ధి చేసింది శూన్యమని, అవినీతిడబ్బు రాజకీయాలతో ఓట్ల కోసం ప్రజల ముందుకు వస్తున్న పార్టీలను ఓడించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే ఉద్యమాల నేత పాలడుగు భాస్కర్‌ని గెలిపిస్తే శాసన సభలో ప్రజా గొంతుక వినిపిస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. మధిర నియోజకవర్గం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని కొత్త గోపవరం, గుంటుపల్లి గోపవరం, భీమవరం, అయ్యవారిగూడెం, రాజుదేవులపాడు, మామునూరు, బనిగండ్లపాడు తదితర గ్రామాలలో 100 పై చిలుకు ప్రచార రథం వెంట బైక్ ర్యాలీగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ 200 ఎకరాల విస్తీర్ణం కలిగిన జమలాపురం చెరువుని పర్యాటక కేంద్రంగా సుమారు పది గ్రామాల పైబడి సాగు నీరు, మండల ప్రజలకు తాగు నీరు అందించే మంచినీటి పథకానికి ఆనాడు కేంద్ర పర్యాటక మంత్రిగా కొణిదల చిరంజీవి నిధులు మంజూరు చేస్తే వాటిని ఉపయోగించుకోవటం చేతకాక తన స్వార్థం కోసం మామునూరు పేట చెరువుకు జమలాపురం చెరువు పేరుతో సుమారు 70 కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని బూడిదలో పోసిన పన్నీరులాగా చేసింది వాస్తవం కాదా అని భట్టిని ప్రశ్నించారు. ఆ పథకం ఒక్క చుక్క మంచి నీరు మండల ప్రజలకి అందించావా అని అడిగారు. సాగర్ జలాలను మూడో జోన్ నుండి రెండో జోనుగా మార్చుతానని చెప్పి ఇచ్చిన హామీని నెరవేర్చావా అని అన్నారు. 6 వేల ఎకరాలకు సాగునీరు అందించే కట్లేరు ప్రాజెక్టుని స్థిరీకరించి నీటి సామర్థ్యాన్ని పెంచుతానని చెప్పి చేశావా అని అడిగారు. సాగు నీరు లేక ఈ రో జు పంట పొలాలన్నీ ఎండిపోతున్నాయని అన్నారు. 15 సంవత్సరాలు శాసన సభ్యుడిగా ప్రజలు అధికారం ఇస్తే నువ్వు చేసింది శూన్యం అని అందుకే భట్టిని కచ్చితంగా ఓడించాలని అన్నారు. నమ్ముకున్న పార్టీకి వెన్ను పోటు పొడిచి పార్టీలు మార్చి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఈ మండలానికి ఏం చేసావో చెప్పాలని అన్నారు. బోడిపూడి సుజల స్రవంతి పథకాన్ని నిర్వీర్య పరిచి మిషన్ భగీరథ పేరుతో మండలానికి చిట్ట చివరి గ్రామాలైన సత్యనారా యణపురం, గట్ల గౌరవరం గ్రామాలకి ఒక్క చుక్క మంచి నీటిని అందించారా అని అడిగారు. కాలేశ్వరం ప్రాజెక్టును కట్టి ప్రజా ధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. నిరు పేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చారా అన్నారు. లింగాల కమల్‌రాజ్ ఓడించాలని అన్నారు.

త్వరలో జరగనున్న ఎన్నికలలో భట్టిని, కమల్‌రాజుని ఓడించాలని పిలుపు నిచ్చారు. డబ్బులను నమ్ముకుని వాళ్ళు వస్తున్నారని, .ప్రజలను నమ్ముకొని మేము వస్తున్నామన్నారు. మమ్మల్ని ఆశీర్వదించండి, ప్రజా సమస్యల పైన కార్మికుల సమస్యలపైన నిరంతరం పోరాటాలు నిర్వహించే పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్ష త్రం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఏజెండగా పని చేస్తున్న నన్ను గెలిపించాలని, బోడిపూడి వెంకటేశ్వరరావు, కట్ట వెంకట నరసయ్య, కొండబోలు వెంకయ్య, రామిశెట్టి పుల్లయ్య వారసుడుగా మీ ముందుకు వచ్చానని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. ఆయా గ్రామాలలో పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు, యువతీ యువకులు అభిమానులు భారీ ఎత్తున హాజరై పాలడుగు భాస్కర్‌కి పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వంగూరి రాములు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, కృష్ణాజిల్లా రైతు సంఘం నాయకులు వీరారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి.. అభివృద్ధికి శ్రీకారం చుడతాం

సత్తుపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాగమయి



నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లిలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆ పార్టీ సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. రాగమయి శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉన్నాయన్నారు. ఆ పథకాలపై ప్రజల నుంచి స్పందన వస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సత్తుపల్లిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆమె ఆరోపించారు. మట్టా కుటుంబం మొదట్నుంచీ సేవ తత్పరత కలిగిన కుటుంబంగా సేవలందిస్తూ వస్తున్నామన్నారు. ఈసారి అవకాశం ఇచ్చి సత్తుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేస్తున్న నాకు చేతి గుర్తుపై ఓట్లేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ రాగమయి ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి, ఎస్కే నాగుల్‌మీరా, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్‌పాషా, గాదె చెన్నకేశవరావు, సందీప్, పింగుల సామేలు, జీవన్, హారిక, రజియా, సరోజిని పాల్గొన్నారు.

అసెంబ్లీలో పేదల ప్రాతినిధ్యం ఉండాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- ప్రజాపోరాటాలే సీపీఐ(ఎం) బలం
- కారేపల్లిలో భూక్యా వీరభద్రంకు ఘన స్వాగతం



నవతెలంగాణ-కారేపల్లి

అసెంబ్లీలో పేదల ప్రాతినిధ్యం ఉండాలని, పేదల పక్షాన నిలిచే సీపీఐ(ఎం) అసెంబ్లీలో అడుగుపెట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. వైరా నియోజవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలుపు కోసం శనివారం కారేపల్లి మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వీరభద్రంకు గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. భూక్యా వీరభద్రంకు అడుగడుగున ప్రజల నీరాజనాలతో మద్దతు తెలిపారు. మోటర్ సైకిల్ ర్యాలీతో పర్యటన సాగింది. ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు ప్రచారానికి తరలి వచ్చారు. భూక్యా వీరభద్రం ప్రజలకు అభివాదం చేస్తు ప్రచారాన్ని సాగించారు. కార్యకర్తలు అట పాటలతో సందడిగా ప్రచారం సాగింది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలు ప్రజల గుండెలలో చిరస్థాయిగా ఉన్నాయని, ప్రజాపోరాటాలే సీపీఐ(ఎం)ను గెలిపిస్తా యన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు, ప్రలోభాలకు గురి చేసే నాయకులతో ఒరిగేది ఏమిలేదన్నారు. ఎన్నికల అనంతరం ప్రజలతో మమేకం అయ్యేది సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. ప్రజాపోరాటాలే సీపీఐ(ఎం) బలమని అసెంబ్లీలో పేదల వాణి వినిపించేది సీపీఎం మాత్రమేనన్నారు. సీపీఎంను గెలిపించి పేదల ప్రాతినిధ్యంను చట్టసభలలో నిలుపు దామన్నారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పోడు పై ప్రభుత్వ నిర్బంధాలు ఎదుర్కొని పేదల పక్షాన నిలిచిన చరిత్ర సీపీఐ(ఎం)దన్నారు. స్థానిక సమస్యదగ్గర నుంచి సంక్షేమ పథకాలు అందేవరకు సీపీఐ(ఎం) పేదలకు అండగా ఉందన్నారు. నీతి, నిజాయితీగా ప్రభుత్వ పథకాలు అందాలంటే సుత్తికొడవలినక్షత్రంకు ఓటు వేసిన తనను గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారం ఆల్యాతండా, పోలంపల్లి, భాగ్యనగర్‌తండా, గుట్టకింది గుంపు, అప్పాయిగూడెం, సూర్యతండా, కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, జిల్లాకమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, నాయకులు మెరుగు రమణ, దాసరి మల్లయ్య, కే.ఉమావతి, తేజావత్ చందర్, శంకర్, రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, ఎల్లంగి పిచ్చయ్య, బందేలి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాట ఫలితమే పోడు పట్టాలు

- పేదల నివాస స్థలాల కేటాయింపుకు కృషి
- కరోనా కాలంలో విరాళాలతో నిత్యావసర సామగ్రి పంపిణీ
- సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్‌కు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ-అశ్వారావుపేట





అశ్వారావుపేట నియోజక వర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజనుల్లో, పోడు సాగు దారుల్లో సీపీఐ(ఎం)కు పునాది వేళ్ళూనుకుని ఉంది. నియోజక వర్గం వ్యాప్తంగా 25 వేల ఎకరాల్లో ప్రభుత్వం పోడు పట్టాలు ఇవ్వడం వెనుక పార్టీ ఎన్నో ఏండ్లు పోరాట కృషి దాగి ఉంది. 1996లో నాడు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నేటి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నేతృత్వంలో నందిపాడులో ఈ నియోజక వర్గంలో పోడు పోరాటం ప్రారంభం అయింది. ఈ పోరాటం నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో నిరాటంకంగా సాగింది. 2005లో నాటి యూపీఏ కేంద్ర ప్రభుత్వంలో 46 మంది పార్టీ ఎంపీలు సహకారంతో ఎంపీ మీడియం బాబురావు కృషి ఫలితంగా అటవీ హక్కులు చట్టం రూపుదిద్దుకుంది. ఈ చట్టం అనుసరించే పార్టీ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు, నాయకులు పై పోలీస్ కేసులు వెరసి నేడు తెలంగాణ ప్రభుత్వం సాగుదారులకు పోడు పట్టాలు అందించింది. పేదలు నివాసం కోసం ఇంటి స్థలాలు కేటాయింపులకు నాడు డివిజన్ కార్యదర్శిగా ఉన్న కొక్కెరపాటి పుల్లయ్య, ఆయా మండలాల కార్యదర్శులు, చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు ఫలితంగా నియోజక వర్గం వ్యాప్తంగా అనేక కాలనీలు రూపుదిద్దుకున్నాయి. కరోనా కాలంలో లక్షలాది రూపాయలు విరాళాలు ద్వారా సేకరించి గిరిజన ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు వెంకట్, రాష్ట్ర నాయకులు సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి అన్నవరం కనకయ్య, జిల్లా నాయకులు హాజరై పంపిణీ చేసారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మేజర్ పంచాయతీకి కొక్కెరపాటి పుల్లయ్య రెండు సార్లు సర్పంచ్‌గా పనిచేసి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసారు. నందిపాడు పంచాయతీ సర్పంచ్‌గా సీనియర్ నాయకులు ఊకే వీరాస్వామి నేడు సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. గతంలోనూ వీరాస్వామి సతీ మణి బుల్లెమ్మ సర్పంచ్‌గా పని చేసారు. ఈ నేపథ్యంలో నియోజక వర్గం వ్యాప్తంగా సీపీఐ(ఎం)కు గట్టి పునాది ఉంది. ప్రస్తుతం పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న అర్జున్ రావు పిట్టల సైతం సంఘటిత, అసంఘటిత కార్మికులు పక్షాన నిరంతరం కృషి సల్పుతూ ఉన్నారు. గత రెండు మూడు నెలలు పాటు అశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు సీఐటీయూ జిల్లా బాధ్యులు గానే సమ్మెలకు నేతృత్వం వహించారు. ఈ నేపథ్యంలో కార్మిక-శ్రామిక-కర్షక రంగాలు బల పరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థిగా అర్జున్ రావుకు రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

జారెను గెలిపించండి.. అభివృద్ధి మేము చూసుకుంటాం

- తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ-దమ్మపేట



30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ బలపరచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆది నారాయణను అశ్వారావుపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిపించండి నియోజకవర్గ అభివృద్ధి తాము చూసుకుంటామని అభివృద్ధి విషయం మాకు వదిలివేయండని తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం దమ్మపేటలోని మల్లారం రోడ్డులో కాంగ్రెస్ నాయకుడు అత్తులూరి వెంకటరామారావు పామాయిల్ క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత 40 సంవత్సరాలలో అనేక విధాలుగా అభివృద్ధి చేశానని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో తనకు భాగస్వామ్యం కలిగిందని తుమ్మల పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొట్ట మొదటిగా గెలిచేది మన అశ్వారావుపేట యే నని తాను యువకుడిగా ఉన్నపుడు ఎన్‌టీ రామారావు ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానని నేటి వరకు అదే స్ఫూర్తితో పనిచేస్తున్నానని అన్నారు. ఈ ఎన్నికలలో ఎవరూ అధైర్య పడవద్దని వెనుకడుగు వేయవద్దని కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు హాస్పటల్‌లో చేరుతున్నట్లు ఆరోగ్యం బాగోలేనట్లు ప్రచారాలు నిర్వహిస్తారని ఆ ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని పొంగులేటి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి జారె ఆదినారాయణ మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్తానాన్ని, తాను ప్రజలకు చేసిన సేవలను వివరించారు. కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి తనను గెలిపించాలని గెలిచిన అనంతరం అదే స్థాయిలో తాను పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, టీడీపీ, వైయస్ఆర్ టీపీ, కాంగ్రెస్ పార్టీ 5 మండలాల నుండి వచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






చివరి రక్తబొట్టు వరకూ..

ప్రజాసేవకే నా జీవితం అంకితం

- ప్రజల ఆశీర్వాదమే నన్ను గెలిపిస్తుంది
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మణుగూరు



నా చివరి రక్త బొట్టు వరకు ప్రజాసేవకే నా జీవితం అంకితం చేస్తానని, గతంలో శాసనసభ్యులు రెండుసార్లు గెలిచి పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ప్రజల ఆశీర్వాదమే నన్ను గెలిపిస్తుందని పినపాక కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సుమారు రెండు నెలలు గడపగడప కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేశారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి కుటుంబానికి ప్రచారం చేశామన్నారు.

కోవిడ్ సమయంలో ప్రజలకు అండగా ఉన్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న జర్నలిస్టులకు అండగా నిలిచారు. ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గోదావరి వరదల సమయంలో ప్రజలకు నిత్యం సేవలు చేశారని ప్రజలు గుర్తు చేసుకున్నారు. ప్రజా ఆశీర్వాదమే నన్ను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2018 సాధారణ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ నిత్యం ప్రజల్లో ఉన్నారు. ఆపద సమయంలో అండగా చేయూతనిచ్చారు. పాయ వెంకటేశ్వర్ల కుటుంబం కాంగ్రెస్ నేపథ్యం వామపక్షా విద్యార్థి యువజన విభాగాలైన ఏఐఎస్ఎఫ్, ఏవైఎఫ్ఐ విభాగాల్లో చురుగ్గా పనిచేశారు. అనంతరం సీపీఐ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహించారు. 1999 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బూర్గంపాడు శాసన సభ్యునిగా సీపీఐ(ఎం), సిపిఐ వామపక్షాల పోత్తులతో శాసనసభ్యులు గెలిచామన్నారు. 2004లో సీపీఐ పార్టీ నుండి మరోసారి పాయం గెలిచి ప్రజల ఆదరణ పొందారు. 2014లో వైఎస్ఆర్సిపి, సిపిఎం ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం సభ్యునిగా చట్ట సభలో అడుగుపెట్టారు. 2023లో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ నాయకత్వంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ప్రచార కార్యదర్శి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొడెం వీరయ్య, డీసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఆశీర్వాదంతో పినపాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు అన్ని మండలాల అధ్యక్షులు అండదండలతో ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని ఆయన అన్నారు.

కారుకు ఓటేసి అభివృద్ధికి సహకరించండి

- కపట నాటకాలు కల్లబొల్లి మాటలకు మోసపోకండి
- ఎన్నికల ప్రచారంలో వనమా

నవతెలంగాణ-కొత్తగూడెం

కేసీఆర్ పాలనలోనే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, పని చేసిన వారిని ఆదరించాలని, కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని, కపట నాటకాలు కల్లబొల్లి మాటలతో ఓట్ల కోసం వచ్చే వారి వలలో పడి మోసపోవద్దని కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రజలను కోరారు. శనివారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్, రాంనగర్, బాబుక్యాంప్, ఎన్‌కె నగర్, రామాంజనేయ కాలనీలలో వనమా పార్టీ శ్రేణులతో కలిసి పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత వనమా వెంకటేశ్వరరావు విద్యానగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు షో నిర్వహించారు. ఎన్నికల



ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి వనమాకు పెద్దఎత్తున మద్దతు లభించింది. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో వనమా మాట్లాడారు. కొత్త గూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా కృషి చేశానని చెప్పారు. ప్రజలు నేను చేసిన అభివృద్ధిని చూసి మరో సారి ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్తగూడెం నియో జకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే తనను ఆశీర్వదిస్తే గెలి పిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతానని భరోసా ఇచ్చారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో జిల్లా నాయకులు మానవతా రాయ్, ఎడవల్లి కృష్ణ, జెడ్పీ వైస్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర రావు, పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 8
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | నవంబర్ 19-2023 www.navatelangana.com

కష్టజీవుల కోసం నిరంతరం పనిచేసే అర్జున్‌ని గెలిపించండి

- ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీకి పంపించాలి : బాబురావు

నవతెలంగాణ-ములకలపల్లి



కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రశ్నించే గొంతుక పిట్టల అర్జున్‌కి ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు కోరారు. మండల పరిధిలోని పూసుగూడెం, వికె రామవరం, ఒడ్డురామవరం, వేముకుంట, చింతలపాడు, మామిళ్ళగూడెం, చాపరాలపల్లిలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేడు చట్టసభలలో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని చట్టసభలలో ప్రజా సమస్యలపై గళం ఎత్తి ప్రశ్నించి ప్రభుత్వం మెడలు వంచి ప్రజా సమస్యలు పరిష్కారానికి కమ్యూనిస్టులు పనిచేస్తారని అన్నారు. దోపిడి దారులను, అవినీతిపరులను, ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకుంటే ప్రజా సంపదను లూటీ చేస్తారని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన లేని వ్యక్తులు నేడు ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉన్నారని, రోజుకు కొక కండువాలు పార్టీలు మార్చే అభ్యర్థులకు ఓట్లు వేస్తే ప్రజా సంపదను దోచుకొని తింటారని విమర్శించారు. ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి అంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి కామ్రేడ్ పిట్టల అర్జున్‌ని ఎమ్మెల్యేగా గెలిపించి మన ప్రజల తరుపున అసెంబ్లీకి పంపిస్తే మనకు రక్షణగా నిలబడాతడని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, అభ్యర్థి పిట్టల అర్జున్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య, ఎం.జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, వీరస్వామి, నాగేశ్వరరావు, ఆదినారాయణ, రవికుమార్, నిమ్మల మధు, లక్ష్మీ నర్సయ్య, తిరుపతమ్మ అమల, జగ్గు, మడివి రమేష్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి పట్టం కట్టండి...

- రోడ్ షోలో రేగా కాంతారావు

నవతెలంగాణ-గుండాల



పనిచేసే వారికి పట్టం కట్టండని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. మండలంలో కాచనపల్లి, మామ కన్ను, ముత్తాపురం, గుండాల, లింగగూడెం, రోళ్లగడ్డ, శంభుని గూడెం, శెట్టిపల్లి గ్రామపంచాయతీలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. పనిచేసే వారికి పట్టం కట్టండి పినపాక నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. విద్యుత్, వ్యవసాయం, వైద్య, విద్య రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించామన్నారు. ప్రతి కుటుంబ ఏదో రూపంలో ప్రభుత్వ సహాయం పొందుతున్నాయన్నారు. మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

చరిత్రలో ఏ పార్టీ చేయని అభివృద్ధి ఇల్లందులో చేశాం

- ప్రచారంలో చైర్మన్లు దిండిగాల, హర్సింగ్ నాయక్

నవతెలంగాణ-ఇల్లందు



నియోజవర్గ చరిత్రలో ఇల్లందులో ఏ పార్టీ చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ పార్టీ చేసి చూపించిందని మార్కెట్ కమిటీ చైర్మెన్ హర్సింగ్ నాయక్, గ్రంథాల సంస్థ చైర్మెన్ దిండిగాల రాజేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శనివారం ఇంటింటి ప్రచారం రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డులోని గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత హరిప్రియ హరి సింగ్ నాయక్‌లు నాలుగున్నర సంవత్సరాలలో ప్రాంతానికి చేసిన అభివృద్ధి మరువలేనిదన్నారు. ఇల్లందు ప్రాంత ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ఓటు వేసి, హరిప్రియను భారీ మెజార్టీలో గెలిపించాలని కోరారు.

అర్జున్ పర్యటన విజయవంతం చేయండి

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



పేదల పెన్నిధి ప్రజా ఉద్యమ కారుడు అశ్వారావుపేట శాసన సభ సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ పర్యటన ఈ నెల 20, 21వ తేదీన మండలంలో వున్నందున ఆయన పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్జున్‌ని చట్ట సభల్లోకి పంపితే పేదలకు తరుపున అయన గొంతు వినిపిస్తారన్నారు. మండలంలో రెండు రోజులు జరిగే ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉబ్బనపల్లి నాగేశ్వరావు, మండల కార్యదర్శి వెంకటరత్నం, కోటయ్య, ఆదినారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో సర్పంచ్, ఉప సర్పంచ్ చేరిక

నవతెలంగాణ-పినపాక



పినపాక మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నిట్ట వెంకటేశ్వర్లు, సీతారాంపురం సర్పంచ్ నాలి మహేష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మీడియా శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం సర్పంచ్ కృష్ణరాజు, పొట్లపల్లి సర్పంచ్ కల్యాణి, పాండురంగాపురం సర్పంచ్ ఈసం భవతి, పినపాక సర్పంచ్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం పాల్గొన్నారు.

పాయంకే తెలుగుదేశం మద్దతు

- నియోజకవర్గం నాయకులు నారాయణ దొర

నవతెలంగాణ-మణుగూరు



2023 సాధారణ ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణ దొర తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ ఇతర నాయకులు నాయకులతో పినపాక నియోజకవర్గం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నిర్ణయంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిర్ణయం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పాయం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర బి.అయోధ్య చారి నాయకులు హాజరై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్కు మద్దతు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి, మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, టీఎన్ టీయూసీ అధ్యక్షులు తెల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామాజిక అభివృద్ధికి తొలి మెట్టు

నవతెలంగాణ-మణుగూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ నిర్వహించే స్కూల్ విద్యార్థుల కోసం తొలిమెట్టు కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు సామాజిక సేవ రంగాన్ని పరిచయం చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. అందుకోసమని డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రతి శనివారం వాలంటీర్లుగా ప్రతి కళాశాలకు పంపి వారికి సామాజిక సేవ పట్ల అవగాహన కార్యక్రమం కలిగించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, దాంట్లో భాగంగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలి మెట్టు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు అనేక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సామాజిక సేవా అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ జూపూడి అనిల్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ కరీం, డాక్టర్ అనురాధ, రమేష్ బాబు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే.. సేవకుడిగా పని చేస్తా..

- పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తాం
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తామని, నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న సమస్య ఎదురైనా... నేనున్నానంటూ ముందుకు వచ్చే తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదిస్తే సేవకుడిగా సేవ చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. 30న జరుగనున్న ఎన్నికల్లో భాగంగా శనివారం ఆయన రేగళ్ల, మైలారం, గట్టు మల్ల, బంగారుచెలక గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అధికార పార్టీ బీఆర్ఎస్ చేసిన అరాచకాలను తాను మాత్రమే ఎదుర్కొని పోరాటం చేశానని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ టికెట్లు వస్తే తప్ప పోటీ చేయమని కొందరు, చివరి నిమిషంలో నామినేషన్ వేసి మరికొందరు ఓట్లు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివారు కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి పని చేయరని అన్నారు. ప్రజల మధ్యలోనే లేని నాయకులకు వారి ఓట్లు ఎలా కావాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మలోత్ వీరునాయక్, శంకర్, వినయ్, సోను, శివ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల ఎన్నికల ఓటింగ్ చైతన్య సదస్సు

నవతెలంగాణ-ఇల్లందు

స్థానిక ఇల్లందు నెంబర్ 2 బస్తీ శ్రీకృష్ణ భజన మందిర్ నందు ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో శనివారం వికలాంగులకు ఎన్నికల ఓటింగ్ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సంఘం అధ్యక్షుడు తేళ్ల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీరామోజు ఈశ్వర్, జనరల్ సెక్రెటరీ చెలిమల్ల రాజేందర్‌లు వికలాంగులు తమ ఓటింగ్ హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలిపారు.

ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు మేలు
- ఎన్నికల ప్రచారంలో కూనంనేని

నవతెలంగాణ-పాల్వంచ



కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా ఏర్పడుతుందని సీపీఐ కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రాగలిగిన ఆ పథకాలు అమలు జరగాలంటే సీపీఐ, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీజెఎస్, టీడీపీ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు కంకి కొడవలి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు బస్తీలలో జరిగిన రోడ్ షో లో కూనంనేని మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తూచ తప్పకుండా అమలు చేసేందుకు మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కృషి చేస్తుందని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ, కాంగ్రెస్, టిజెఎస్, సీపీఐ(ఎం), టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సంపద, సంక్షేమం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యం

నవతెలంగాణ-దమ్మపేట



సంపదలు పెంచి దానిని సంక్షేమ రూపంలో మలచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలకు అందజేయటం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమని మరొకరికి అసాధ్యమని అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త దారా యుగంధర్, దమ్మపేట వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, వగ్గెల పూజ, పేర్కొన్నారు. శనివారం దమ్మపేట మండల కేంద్రంలో ముగ్గురు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతర విద్యుత్, రైతు బంధు, వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు ఊహకందని రీతిలో కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని అభివృద్ధి ఆగకుండా ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే మెచ్చాను గెలిపించడమే ఏకైక మార్గం అని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కారుమూరు సతీష్, లక్ష్మయ్య, శ్రీనివాసరావు, రాంబాబు, బాబు, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వనమా గెలుపు కోసం సైనికుల్లా కష్టపడాలి

- బీఆర్ఎస్ నాయకులు పిలుపు
- పాల్వంచలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-పాల్వంచ

ఈ 15 రోజులు వనమా గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల కష్టపడాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచలోని కెఎస్పీ రోడ్‌లో బీఆర్ఎస్ ప్రాంతీయ కార్యాలయాన్ని అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. వచ్చే పదిహేను రోజుల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల ఇంటింటికి తిరిగి వనమా విజయానికి కృషి చేయాలని చెప్పారు. పాల్వంచ మండల నుంచి 20వేల మెజార్టీతో వనమాను గెలిపించుకోవాలని బూత్ కమిటీ వారి వారి బూతుల్లో విశిష్ట ప్రచారం చేయాలని చెప్పారు. పార్టీలో ఎంతోమంది నేతలు వస్తుంటారు పోతుంటారు కార్యకర్తలు పార్టీ రథసారథులని కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి శ్రీరామ రక్షా అన్నారు. వనమా వేల కోట్లు నిధులతో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాడని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, మల్కాపురి రాజుగాడు, ఎస్వీఆర్‌కె ఆచార్యులు, వనమా రామకృష్ణ, శ్రీరామ్ మూర్తి, సత్యం, మైపరి రామలింగం, దాసరి నాగేశ్వర రావు, కాలువ ప్రకాష్, ముత్యాల రమణమూర్తి, సోమయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ సేవలు సద్వినియోగపరచుకోండి

- తల్లిని కోల్పోయిన తనయుడికి డీటీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-చర్ల

ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన, దురదృష్టవశాత్తు కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి బాసటగా ఉండే ఎల్ఐసీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ భరణి బాబు కోరారు. ఆ మేరకు శనివారం ఆయిల్ బంక్ ఏరియాలో నివాసం ఉండే బెల్లంకొండ తిరుపతమ్మ అకాల మరణం చెందడంతో నామినీగా ఉన్న తన కుమారుడికి ఎల్ఐసీ సంస్థ రూ.ఐదు లక్షల 37 వేల 458 తన తనయుడుకు అందించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జీవిత బీమాను విధిగా జమ చేసుకోవాలని ఆయన సూచించారు. గత నెలలో డెంగ్యూ బారిన పడి మరణించిన వ్యక్తి కుటుంబానికి ఎల్ఐసి భద్రాచలం శాఖ జీవన్ లాబ్ అనే బీమా పథకం ద్వారా ఈ నగదు అందజేసినట్టు తెలిపారు. బెల్లంకొండ సత్యనారాయణకు మోతుకూరి ప్రభాకర్ నేతృత్వంలో డీటీ చేతుల మీదుగా నగదు అందించారు.

దుగ్గి కృష్ణ గెలుపును కాంక్షిస్తూ ద్విచక్ర వాహనాల ర్యాలీ



నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గికృష్ణను గెలిపించాలని పార్టీ ఆధ్వర్యంలో గార్ల పట్టణంలో శనివారం ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి కరపత్రలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచిన పాలక పార్టీల అభ్యర్థులు తమ స్వలాభం కోసం పార్టీలు మారుతూ నియోజకవర్గ ఓటర్లను మోసం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అంబటి వీరస్వామి, జి.వీరభద్రం, ఏ.రామకృష్ణ, ఆర్.శ్రీను, బిక్షం, రాము, కోటయ్య, శ్యామ్, కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

పొదెం గెలుపు కోరుతూ విస్తృతంగా ప్రచారం



నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఈ నెల 30న జరగనున్న శాసన సభ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోదెం వీరయ్య గెలుపు కోరుతూ పార్టీ శ్రేణులు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు (అబ్బులు) ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం, అడవి రామవరం, భీమవరం, కోయనర్సాపురం, మారాయి గూడెం రామచంద్రుని పేట, రామచంద్రపురం, జడ్ వీరభద్రారం మంగువాయి బడవా, గ్రామాల్లో పంట పొలాల్లో పనిచేస్తున్నటువంటి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బైరెడ్డి సీతారామారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శిరపు అప్పలరెడ్డి, పిలక వెంకటరమణారెడ్డి, జువ్వాల వేమన రెడ్డి, యూత్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ లంక శివ, జిల్లా సోషల్ మీడియా చైర్మెన్ కనుబుద్ది దేవా, దుమ్ముగూడెం యూత్ అధ్యక్షులు కోడి చంటి, లంక రాంప్రసాద్, పాల్గొన్నారు.

నేడు గూడెంలో కేటీఆర్ రోడ్ షో

నవతెలంగాణ-కొత్తగూడెం

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు రోడ్ షోలో పాల్గొననున్నారు. కొత్తగూడెంలో రోడ్ షో ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు, ర్యాలీ ఏర్పాటు చేశారు. కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో నిర్వహిస్తున్నారని పార్టీ శ్రేణులు ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలోని పాల కేంద్రం నుండి ఎంజీ రోడ్డు మీదుగా రైల్వే స్టేషన్, బస్టాండ్ మీదుగా, పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ఎత్తున రోడ్ షో నిర్వహించనున్నారని, వేలాది మంది ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని నాయకులు కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం ప్రచారంలో భాగంగా మండలంలోని బంజర తండాలో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు, సీఐటీయూ నాయకులు వెన్ను మోహన్, గుర్రం రామన్న, యాకూబ్, జుజ్జూరి శ్రీను, కత్తి యాదయ్య, నన్నేసాహెబ్, సీనియర్ పార్టీ నాయకులు మెరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కోరం గెలుపు కోసం విస్తృత ప్రచారం



నవతెలంగాణ-ఇల్లందు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్యకు ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్మెన్ డివి సతీమణి బేబీ భార్గవి వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కొరుకు మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డ్‌లో గోచికొండ శ్రీదేవి, ఎస్కే జానీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు సిరిమల్ల రాజు, ధనరాజ్, శ్రీనివాస్, ఈశ్వర్ గౌడ్, గోచికొండ సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు అస్వస్థత



నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని అరుంధతి నగర్ ప్రాథమిక పాఠశాల చెందిన 12 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడంతో అస్వస్థత గురయ్యారు. శనివారం మధ్యాహ్నం భోజనం చేస్తున్న ఆయా విద్యార్థులకు నిత్యం అన్నం తన ఇంటి వద్ద నుంచే భోజనం సిద్ధం చేసి తీసుకొస్తుంది. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం కూడా తన ఇంటి వద్ద నుంచి అన్నంతోపాటు కూర చేసి తీసుకొచ్చింది. పాఠశాలలో ఉన్న 16 మంది విద్యార్థులు భోజనం చేయగా వారిలో 12 మంది విద్యార్థులకు వాంతులు అయ్యాయి. వెంటనే ఉపాధ్యాయులు స్థానిక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అసిస్టెంట్ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో వైద్యం అందించారు. విద్యార్థులను పరీక్షించిన వైద్యులు భోజనంతోపాటు అపరిశుభ్రత తాగే నీరు కారణంగా విద్యార్థులకు వాంతులు అవడానికి కారణం అయ్యాయా అని తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో విద్యార్థులను ఆస్పత్రి నుంచి ఇంటికి పంపించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-దుమ్ముగూడెం

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు చేరువ కావాలంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్ లక్ష్మి పురం గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నుండి 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశం, ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న కేసిఆర్ ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రి కానున్నారని అన్నారు. తెల్లం వెంకట్రావు గెలుపును ఆయనకు కానుకగా అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగవరంసర్పంచ్ సోడి కొండయ్య, దుమ్ముగూడెం పిఏసిఎస్ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు, బీసి సెల్ మండల అధ్యక్షులు బొల్లి శేఖర్ నాయకులు ఈర్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ఇల్లందు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కోసం మేము సైతం అంటూ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ముందుకు సాగుతున్నారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం రఘువరపు రాకేష్ చిన్ని సింగ్ నాయకత్వంలో 12, 13 వార్డులోని 200 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కోరం కనకయ్య గెలుపు కోసం మున్సిపల్ చైర్మన్ డివి నాయకత్వంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజయ్యారు.



కాంగ్రెస్ గూటికి హమాలీ వర్కర్స్

నవతెలంగాణ-ఇల్లందు

పట్టణానికి చెందిన 75 మంది హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు శనివారం మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మెన్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మెన్ అనసూర్య, మాజీ వైస్ చైర్మెన్ రమేష్ చంద్ర గుప్త, కౌన్సిలర్ వార రవి, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెలు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాలి
- కోరం కనకయ్య

నవతెలంగాణ-ఇల్లందు

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మడత వెంకట్ గౌడ్ ముఖ్య అనుచరులు బొల్లి రాజుతో సహా మరో నలభై మంది యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కాంగ్రెస్ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని కోరుతూ, కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మెన్ అనసూర్య, మాజీ వైస్ చైర్మెన్ రమేష్ చంద్ర గుప్త, కౌన్సిలర్ వార రవి, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెలు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ జాఫర్, నాయకులు ఎండీ ఝానీ, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన అవసరం

మహిళా కళాశాల విద్యార్థుల బొటానికల్ టూర్

కళాశాల ప్రిన్సిపల్ చింతా శారద



నవతెలంగాణ-కొత్తగూడెం

విద్యార్థులకు క్షేత్రస్థాయి అధ్యాయరం, పరిశీలన వృక్ష శాస్త్రంలో ఎంతో అవసరమని సింగరేణి మహిళా కళాశాల ప్రిన్సిపల్ చింతా శారద, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జి.మంజుల అన్నారు. సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు శనివారం బొటానికల్ ఫీల్డ్ స్టడీ టూర్ నిర్వహించారు. ఈ టూర్‌లో భాగంగా కొత్త సాంకేతిక పరికరాలు-వాటి విజ్ఞాన వినియోగ విషయం అవగాహనపై బొటానికల్ ఫీల్డ్ స్టడీ టూర్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. బొటానికల్ టూర్‌లో ద్వితీయ సంవత్సరం ఎంఎస్సీ బోటనీ, తృతీయ సంవత్సరం బిఎస్సి బొటనీ విద్యార్థులు పాల్గొన్నారు. అశ్వారావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తీసుకువెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా డాక్టర్ కె.శిరీష, డాక్టర్ డి.స్రవంతి అసిస్టెంట్ ప్రొఫెసర్సు వివిధ రకాల తృణ ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆధునిక సాగు గురించి వివరించారు. అనంతరం వివిధ రకాల మొక్కలు వాటి పెంపకం, గ్రీన్ హౌస్‌లో ఎలా సాగు చేయాలో డాక్టర్ నీలిమ వివరించారు. అనంతరం డాక్టర్ టి. పావని వర్మి కంపోస్ట్ తయారీ, విధానం గురించి విద్యార్థులకు డెమో ఇచ్చారు. డాక్టర్ పి.రెడ్డి ప్రియా జీవన ఎరువులైన రైజోబియం, అజిటోబాక్టర్, క్రిమిసంహారాలైన ట్రైకోడెర్మా, సుడోమోనాస్ గురించి వివరించారు. డాక్టర్ ఎస్.మధుసూదన్ రెడ్డి విత్తన శుద్ధి వాటి ఫల వంత శాతాన్ని తెలుసుకునే అధునాతన పరికరాల గురించి వివరించారు. అసోసియేట్ డీన్‌లు డాక్టర్ ఐవి.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జె.హేమంత్ కుమార్‌లు విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎం.పుష్పలత, బి. సరోజ, సిహెచ్.సుమలత, డాక్టర్ కె.రాజ్యలక్ష్మి, కె.ఉషా రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఓటర్‌కు ఓటర్ స్లిప్పులు అందజేయాలి

ఎంపీవో వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-పినపాక

బీఎల్వోలు బాధ్యతాయుతంగా ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకూ పంపిణీ చేయాలని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. బీఎల్వోలతో కలిసి పినపాక మండల కేంద్రంలో వాటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో కేసీఆర్ రోడ్ షో

ట్రాఫిక్ ఆంక్షలు

నవతెలంగాణ-ఇల్లందు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు ఆదివారం సమావేశం, రోడ్ షో 12 గంటలకు ఉన్నందున ఈ మేరకు ట్రాఫిక్ కాంక్షలు మించినట్లు డిఎస్పి తెలిపారు. పట్టణ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ట్రాఫిక్ సమస్యలు లేకుండా సహకరించాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ వాహనాలు అన్ని బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ లో వర్క్ షాప్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



మండలంలోని పొన్నెకల్లు వద్ద గల శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కోడింగ్ అట్ గ్లాన్స్ నాలుగు రోజుల వర్క్ షాప్ ను ప్రిన్సిపల్ డాక్టర్ పన్నాల కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ నందు ఛానెల్ బిటెక్,ఐటీ ట్రైనింగ్ హెడ్ ఫౌండర్ యువరాజ్ విశ్వనాథం కోడింగ్ విశిష్టత, వాటి ప్రాముఖ్యత,ప్రోగ్రామింగ్ లో గల మెలుకువలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,కళాశాల డైరెక్టర్ శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య,కళాశాల ఎక్జిక్యూటవ్ డైరెక్టర్ సాయి గీతికా,ప్రిన్సిపల్ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ సాంకేతిక పరిశోధ పరిశోధనాత్మకమైన,వినూతనమైన విద్యాబోధనలు సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఈ విద్యాసంవత్సరం నుంచి నూటికి నూరు శాతం 100% ప్లేస్మెంట్స్ దిశగా కావలసిన విద్యాబోధనను అందిస్తుందని తెలిపారు.

కాంగ్రెస్‌కు టీడీపీ మద్దుతు

మధిర : మధిర పట్టణం క్లబ్ కాంప్లెక్స్‌లో కాంగ్రెస్, టీడీపీ పార్టీల సమన్వయ సమావేశం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ మాట్లాడుతూ అధిష్టానం పిలుపు మేరకు ఈనెల 20తేది సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి అన్ని డివిజన్లో టిడిపి, కాంగ్రెస్ శ్రేణులు కలిసి విస్తృత ప్రచారం చేసి మల్లు భట్టి విక్రమార్క అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ, విజయ్‌కుమార్, మొండితోక సుధాకర్, మునుగోటి వెంకటేశ్వర్లు, చెరుకూరి నాగార్జున, యన్నం కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

దద్దరిల్లిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

- **అభ్యర్థి రాందాస్ నాయక్‌కి ఘన స్వాగతం**



నవతెలంగాణ-కొణిజర్ల

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారానికి మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కొణిజర్ల మండల కేంద్రం నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం మల్లుపల్లి రామనర్సయ్యనగర్ అన్నవరం తుమ్మలపల్లి బోడియతండా తనికెళ్ళ అమ్మపాలెం రాజ్యతండా చిన్నగోపతి అనంతారం పెద్దగోపతి, బోట్లకుంట, పెద్దమునగాల, రెడ్డిగూడెం, కొండవనమాల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. అయా గ్రామాల్లో స్థానిక నాయకులు రాందాస్ నాయక్ కి మహిళలు హరతులతో తిలకదిద్ది పూలు జల్లుతు డిజెలతో కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు. మాయమాటలతో ప్రజల వద్దకు వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎల్డీయం సూరంపల్లి రామారావు, దోబ్బల సౌజన్య, ఎంపీపీ గోసు మధు, వడ్డె నారాయణ, షేక్ మస్తాన్, కోసూరి శ్రీనివాస్‌రావు, పరికపల్లి శ్రీనివాస్‌రావు, టిడిపి మండలాధ్యాక్షుడు తాతా సుధాకర్, కాంగ్రెస్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాలీబ్ పాషా అద్వర్యంలో రాందాస్ నాయక్ ఘన స్వాగతం

మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు షేక్ గాలీబ్ షాషా అద్వర్యంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్‌కి పూలు జల్లుతు బాంబులు కాలుస్తూ డిజె బ్యాండ్ మేళంతో తన శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు.

పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-తిరుమలాయపాలెం

కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి శనివారం ముమ్మర ప్రచారం చేశారు. రమణతండా, బలరాంతండా, బాలాజీ నగర్ తండా, బీసరాజుపల్లి తండా, ఏదుళ్లచెరువు గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలు, వృద్ధులు, నిరుపేదలు, నిరుద్యోగులు, రైతులు, కౌలు రైతుల కోసం ఆరు గ్యారెంటీలను పొందుపరిచినట్లు తెలిపారు.అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ బోడా మంగీలాల్, ఐఎన్‌టీయూసీ జిల్లా బాధ్యులు కొత్తా సీతారాములు నాయకులు రామసహాయం అరవిందరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సిపిఐ కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో ట్రై కార్ జీఎం ఆకస్మి తనిఖీ

100శాతం ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-ఇల్లందు

పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలల్లో శనివారం సీటీడబ్ల్యూఓ ట్రైగర్ జీఎం స్పెషల్ ఆఫీసర్ శంకర్రావు ఆకస్మిక తనకి చేశారు. మెనూ నాణ్యత, రికార్డ్స్, పిల్లల మెటీరియల్స్ పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలు గదులు, పరిశుభ్రత, పారిశుధ్యం పచ్చదనం తదితరాలు పరిశీలన చేశారు. విద్యార్థుల నోటుబుక్స్ మెటీరియల్స్ చూసి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఏటీఎండబ్ల్యూఓ, వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు స్టాఫ్‌తో మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థుల రిజల్ట్స్ గత ఏడాది పర్సంటేజ్ వివరాలు చూశారు. ఈ విద్యా సంవత్సరంలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచనలు సలహాలు ఇచ్చారు. కల్పిస్తున్న సౌకర్యాలతో సంతృప్తి చెందారు. వారి వెంట ఇల్లందు ఏటిడిఓ రూపా దేవి, ప్రధానోపాధ్యాయులు రవి, వార్డెన్ సునీత తదితరులు పాల్గొన్నారు.

మర్కోడు, అనంతోగులో డీడీ మణెమ్మ ఆకస్మిక తనిఖీ

గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని మర్కోడు, అనంతోగులో డీడీ మణెమ్మ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు అందుతున్న మెనూ సౌకర్యాలు పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యాలు చదువుపై దృష్టి పెట్టాలని తగు సూచనలు చేశారు. వారి వెంట భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ప్లానింగ్ కమిటీ కన్వీనర్‌గా రామ్మూర్తినాయక్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార ప్లానింగ్ కమిటీ కన్వీనర్‌గా మండల పరిధిలోని పెద్దతండా గ్రామానికి చెందిన ధరావత్ రామ్మూర్తి నాయక్‌ను నియమిస్తు ఏఐసీసీ కార్యదర్శి కేసీ.వేణుగోపాల్ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రచార ప్లానింగ్ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటర్ గా విజయశాంతిని నియమించిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు, రాష్ట్ర వ్యాప్తంగా 15 మందిని కన్వీనర్లుగా నియమించారు. అందులో ఖమ్మం జిల్లా నుంచి ధరావత్ రామ్మూర్తినాయక్‌కు చోటు కల్పించారు. రామ్మూర్తినాయక్ వైరా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. వైరా టికెట్‌ను రాందాసు నాయక్‌కు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్‌గా నామినేషన్ దాఖలు చేశాడు. పార్టీ నాయకత్వం సూచన మేరకు రామ్మూర్తి నాయక్ తన నామినేషన్‌ను విరమించుకున్నారు. దీనిలో భాగంగా ఏఐసీసీ నాయకులు రామ్మూర్తి నాయక్‌ను ప్రచార ప్లానింగ్ కమిటీ కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయక్‌ను పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.



కప్పల బంధంలో సండ్ర తనయుడు ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని కప్పల బంధం గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర తనయుడు భార్గవ్ ఎస్సీ కాలనీలలో శనివారం ఇంటింటి తిరిగి 30 వ తారీకు కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిగాం ప్రసాద్, సాంబశివరెడ్డి, మాధవరెడ్డి, కోటిరెడ్డి అంజిరెడ్డి, ఆర్.ఎం.పి లు బుడ్డయ్య అప్పారావు నాగేశ్వరావు వార్డ్ మెంబర్స్ శ్రీను, మల్లయ్య, లలిత, లాలయ, తాళ్ల ప్రసాదు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నం సేవా ఫౌండేషన్‌లో రవి కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం

చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవి కుమార్ జన్మదినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాలలో వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని రోగులకు, పండ్లను, అన్నం సేవ ఫౌండేషన్‌లో వృద్ధులు వికలాంగుల, ఆంధ్రప్రదేశ్ లోని పలు మానసిక దివ్యాంగుల కేంద్రాల్లో భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడారు. కోవిడ్ విపత్కర సమయంలో చేతన ఫౌండేషన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్, డాక్టర్ గోపగాని సురేందర్, ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, మాదినేని నరసింహారావు, షేక్ రషీద్, ఆరోగ్య శ్రీ ప్రతినిధి రమ, శ్రీదేవి, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- పాల్వంచ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
- 80 సీసీ కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణ : ఎస్పీ వినీత్

నవతెలంగాణ పాల్వంచ

వచ్చే నెల 3న పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగనున్న శాసనసభ ఎన్నికల లెక్కింపు పకడ్బందీ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేయాల్సిన ఏర్పాట్లను ఎస్పీ వినీత్‌తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ రిటర్నింగ్ అధికారులు ఆర్ అండ్ బి సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ దళితుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 30న పోలింగ్ ముగిసిన తదుపరి అత్యంత భద్రత మధ్య ఈవీఎంలు భద్రపరచాలని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు రికార్డు చేయు విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా విద్యుత్ ఏర్పాట్లు పర్యవేక్షణకు విద్యుత్ శాఖ ఎస్ఈ నోడల్ అధికారిగా నియమించినట్లు చెప్పారు. లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను కేంద్రంలోకి అనుమతించరాదని తెలిపారు. పారిశుద్ధ్య విధులు నిర్వహించే సిబ్బంది జాబితా పోలీసులకు అందజేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. 25న కళాశాలను పూర్తిగా మా ఆధీనంలోకి తీసుకుంటామని ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఓట్లు లెక్కింపు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించి, సన్నద్ధం చేయాలని తెలిపారు. లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు విధులు నిర్వహించే సిబ్బంది ఆవరణ విడిచి వెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. సిబ్బందికి డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మన పోలీస్ తో పాటు కేంద్ర బలగాలతో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రంలో 80 సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్, ఆర్ అండ్ బి ఈ.భీమ్లా, సర్వే ల్యాండ్ రికార్డ్స్ కుసుమకుమారి, నియోజకవర్గ కేంద్ర తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తు తగ్గించాలని జరిగిన పోరాటంలో 25 రోజులపాటు జైలు జీవితం గడిపానని గుర్తు చేశారు. పోడు భూముల పోరాటంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం నిలబడ్డానని అన్నారు. పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేయటమంటే తన జీవితాన్ని ప్రజలకు అంకితం ఇస్తున్నట్లని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంత ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, బీఆర్ఎస్ ఎంపీ మాలోత్ కవిత ఏ మాత్రం అభివృద్ధి పై దృష్టి లేకుండా స్వలాభం కోసమే ఐదు సంవత్సరాలు గడిపారని దుయ్యబట్టారు. సున్నం రాజయ్య పదవీకాలం ముగిశాక భద్రాచలంలో ఒక్క పైసా అభివృద్ధి కూడా చేయలేదని కనీసం పూర్తి చేసిన డబుల్ బెడ్రూంలు కూడా పేదలకి పంచలేని దీనస్థితులు స్థానిక ఎమ్మెల్యే ఉన్నారంటే కాంగ్రెస్ పార్టీ అసమర్థతకు ఇదే ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఎంపీతో పాటు మంత్రులు ఎమ్మెల్సీలు ఉండి కూడా ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించని కేసీఆర్ సర్కార్‌కి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పుల్లయ్య పిలుపునిచ్చారు.

మన్యం అభివృద్ధి కోసం ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర సీపీఐ(ఎం) ది

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు రోడ్లు వీధిలైట్లుతో పాటు విద్య వైద్యం అందించటం కోసం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) భద్రాచలం నియోజవర్గ నాయకులను చూసి జీర్ణించుకోలేని నరహంతకు మావోయిస్టు పార్టీ నాయకులైన బండారు చంద్రరావు, బత్తుల బీష్మారావు, శ్యామల వెంకటరెడ్డితో పాటు ఎంతో మంది నాయకులను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమ నాయకులు ప్రాణాలు తునప్రాయంగా త్యాగం చేశారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి మొత్తం సున్నం రాజయ్య, కుంజా బొజ్జి, ముర ఎర్రయ్య రెడ్డిలా ఆధ్వర్యంలోనే జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కుంజ సత్యవతి గాని, పొదెం వీరయ్య గాని భద్రాచలం నియోజవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదు. భద్రాచలం నియోజవర్గంలో ఐదు సంవత్సరాల నుండి ఆగిపోయిన అభివృద్ధి పునఃప్రారంభించాలి అంటే కచ్చితంగా ఈ ఎన్నికల్లో కారం పుల్లయ్య గెలిచి తీరాలి.

అనంతరం జరిగిన ఎన్నికల ప్రచార క్యాంపియన్‌లో అడుగడుగున ప్రజలు కారం పుల్లయ్యకు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలు వేసి వీర తిలకం దిద్ది హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, బి.రమేష్, సున్నం గంగా, సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు, బీవీజీ తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు జీవనజ్యోతి, ఉస్తేల జ్యోతి, కొరడా శ్రీనివాస్, స్థానిక నాయకులు సతీష్ బాబు, యూన్సీ, పుణ్యవతి, సావిత్రమ్మ, రవణమ్మ, రాజు, అజయ్ కుమార్, భవాని తదితరులు పాల్గొన్నారు.



నేడు కేటీఆర్ రోడ్డు షో



- భద్రాద్రి రామయ్యను దర్శించుకోనున్న రామన్న

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతం చేసింది. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా భద్రాచలానికి మాత్రం ఎన్నికల ప్రచారం కోసం రాకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను కొంతవరకైనా తగ్గించుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు భద్రాచలం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. గత నెలలోనే భద్రాచలం అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన నిమిత్తం రావాల్సి ఉండగా ప్రకృతి కోపంతో పర్యటన రద్దు చేసుకొని వెనుదిరిగిన విషయం తెలిసిందే. ఎన్నికలు దగ్గర పడుతున్నా తరుణంలో కేటీఆర్ కూడా భద్రాచలం పర్యటన రాకపోతే ఆ పార్టీకి భారీ నష్టం జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అతి తక్కువ సమయంలో భద్రాచలం కేటాయించాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా నేడు భద్రాచలం పట్టణంలో ఎన్నికల రోడ్డు షోను కేటీఆర్ నిర్వహించనున్నారు. సీతారాముల కల్యాణాన్ని కూడా తలంబ్రాలు తీసుకురావడం లేదన్న విమర్శలను కొంత మేరకు తగ్గించేందుకు కేటీఆర్ భద్రాద్రి రామయ్య సైతం దర్శించుకోనున్నారు. పర్యటనలో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు హెలికాప్టర్ ద్వారా భద్రాచలం చేరుకొని భద్రాద్రి రామయ్యని దర్శించుకుని 11.30 గంటలకు ఐటీడీఏ సమీపంలో ప్రచార రథం ద్వారా భద్రాచలం వీధులలో రోడ్ షో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో హాజరైన కార్యకర్తలు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం ప్రచారం రథంపై ప్రధాన వీధుల గుండా బ్రిడ్జి సెంటర్ కి వెళ్లి ముగిస్తారు. అనంతరం హెలికాప్టర్ లో ఇల్లందు వెళ్తారు

అధ్యయనంపై ఆసక్తి ఉంటేనే అవగాహన పెరుగుతుంది

అశ్వారావుపేట : అధ్యయనంపై ఆసక్తి ఉంటే ఏదైనా అంశం అవగాహన పెరుగుతుందని, తద్వారా సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవడం వీలు అవుతుందని స్థానిక వ్యవసాయ కళాశాల ఇంచార్జీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఐ.వి.ఎస్ రెడ్డి విద్యార్థులకు ఉపదేశం ఇచ్చారు. శనివారం కొత్తగూడెం సింగరేణి కాలరీస్ మహిళల డిగ్రీ కళాశాల చివరి సంవత్సరం, పీజీ బాటను విద్యను అభ్యసించే 73 మంది విద్యార్థిని, విద్యార్థులు బయో డైవర్సిటీ సందర్శనలో భాగంగా స్థానిక వ్యవసాయ కళాశాలను సందర్శించారు. డాక్టర్ కే.శిరీష పర్యవేక్షణ, సమన్వయంతో పలు విభాగాల్లో నిపుణులైన అధ్యాపకులు విద్యార్థులకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో సేద్య విభాగంలో క్రాప్ కేఫ్టేరియాలో పండించిన చిరు ధాన్యాల పంటలు, పప్పు దినుసుల పంటల గురుంచి డి.స్రవంతి వివరించారు. అనంతరం డాక్టర్ పి.నీలిమ ఉద్యాన విభాగంలో పోలి హౌస్‌లో ఆర్కిడ్స్ పెంపకం గురుంచి వివరించారు. డాక్టర్ టి.పావని వానపాముల ఎరువుల తయారీ గురుంచి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ పి.రెడ్డి ప్రియ జీవ ఎరువు,జీవ పురుగు మందులు ట్రై కోడెర్మా విరిడి, సూడో మోనాస్ తయారీ గురుంచి వివరించారు. ఇంచార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఐ.వి.శ్రీనివాస రెడ్డి విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న సాంకేతిక జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి అంటేనే వనమా : బిఆర్ఎస్ నాయకులు వనమా రామకృష్ణ

- 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరిగినా వనమానే కనిపిస్తాడని అభివృద్ధి అంటేనే వనమా వెంకటేశ్వరరావు అని బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ అన్నారు. పట్టణ పరిధిలోని నవభారత్, శేఖరం బంజర్‌లో సుమారు కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు బానోత్ చందు, భూక్యా ప్రసాద్ ఆధ్వర్యంలో వనమా రామకృష్ణ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వనమా వెంకటేశ్వరరావు చేసిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా వనమా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల సుబ్బారావు, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, కమలాకర్, రాంబాబు, యాకయ్య పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థికి ఐలు మద్దతు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలం సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య ప్రచారానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ తరపున మద్దతు తెలిపారు. పార్టీ ఎన్నికల నిధి కోసం రూ.20వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షులు యం.వి. ప్రసాద రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పాయం రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లేదు.. అందుబాటులో ఉండడు..

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. అందువల్లే ప్రభుత్వంపై ప్రజల పక్షాన పదునైన విమర్శలు చేయడం లేదని ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన జాలిముడి ప్రాజెక్టు నిర్మాణంలో భట్టికి పెద్ద ఎత్తున ముడుపులు ముట్టాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నియోజకవర్గ ప్రజలు ఏదైనా సమస్య కోసం భట్టి క్యాంపు కార్యాలయానికి, ఇంటికి వెళ్లిన గంటలకొద్దీ వేచి ఉండవలసిన పరిస్థితి ఉంటుందని అనేకమంది అంటున్నారు. ప్రజల గురించి పట్టించుకోని భట్టి ఎమ్మెల్యేగా ఉండటం అవసరమా అని నియోజకవర్గం వారు భావిస్తున్నారు. భర్త మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదుకు పరిమితం కాగా భార్య నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి. ప్రతి సంవత్సరం సాగర్ నీటి సమస్యతో పంటలు ఎండిపోతున్న భట్టి ఏనాడు తమ పక్షాన నిలబడలేదని రైతులలో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంగా ఉన్నారు.

సాగర్ నీటి కోసం రోడ్లెక్కి ఆందోళన చేసిన స్పందించిన దాఖలాలు లేవు. మల్లు భట్టి విక్రమార్క మొదటిసారి ఎమ్మెల్యే గెలిచిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్ గా, ప్రభుత్వ చీఫ్ విప్ గా ఉన్న సమయంలో అనేకసార్లు జర్నలిస్టులు కలిసి తమకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వేడుకొన్న పట్టించుకోలేదని జర్నలిస్టులు తీవ్ర ఆవేదనతో ఉన్నారు. భట్టి దర్శనం కోసం గంటలకొద్దీవేచి ఉండాల్సి వచ్చేది. గిరిజన, దళితుల సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోరని, డబ్బున్న వారికి మాత్రమే గౌరవ, మర్యాదలు ఇస్తారనే ప్రచారం కూడా ఉంది. అగ్రవర్ణ సామాజిక వర్గాలకు చెందిన వారికి ఏ పని అడిగితే ఆ పని చేసి పెడతారనే ప్రచారం కూడా పెద్ద ఎత్తున ఉంది.

ప్రజల మధ్య ఉండే అభ్యర్థి కావాలా? హైదరాబాద్ కే పరిమితం అయ్యే వ్యక్తి కావాలా? అంటూ ప్రత్యర్థి వర్గ అభ్యర్థి ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ కు చెందిన వందలాది కుటుంబాలు, నాయకులు భట్టి వ్యవహార శైలికి నిరసనగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. బోనకల్ మండల పరిధిలోనే రావినూతల, బోనకల్ గ్రామంలో గల దళిత కాలనీలోకి కాంగ్రెస్ తప్ప ఏ ఇతర పార్టీకి ఒక్క ఓటు కూడా పడేది కాదు. కనీసం ఓట్ల కోసం ఇతర పార్టీల నాయకులను కూడా కాలనీలలోకి రానిచ్చేవారు కాదు. కాని ప్రస్తుతం కాంగ్రెస్ చాలా బలహీనంగా మారిపోయింది. దీనికి కారణం మల్లు భట్టి విక్రమార్క పై తీవ్ర అసంతృప్తితోనే తాము కాంగ్రెస్‌ను వీడినట్లు వారు అంటున్నారు.

నాటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బోనకల్లు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనటానికి వచ్చినా ఎమ్మెల్యే గా ఉన్న భట్టి మాత్రం మూడు నాలుగు గంటల పాటు ఆలస్యంగా రావడంతో ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు ఎడ్ల బండి మీద బట్టి విక్రమార్క వస్తున్నారా అంటూ చలోక్తి విసిరారు. అయితే ఫోటో కాల్ పాటించవలసి రావటంతో భట్టి విక్రమార్క వచ్చేవరకు తుమ్మల వేచి ఉన్నారు. ఈ విధంగా మల్లు భట్టి విక్రమార్క దొర లాగా వ్యవహరిస్తారనే ప్రచారం కూడా ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. ఇది ఇలా ఉండగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులలో మొట్ట మొదటగా ఓడిపోయేది మల్లు భట్టి విక్రమార్కే నని వ్యాఖ్యానించడం విశేషం.



దొరల పాలనను తరిమికొట్టాలి

- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి
- కొత్వాల శీను కాంగ్రెస్‌లో చేరడం శుభ పరిణామం

నవతెలంగాణ-పాల్వంచ

మన రాష్ట్రంలో దొరల పాలనను తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోచ్ చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మణుగూరులో రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్ చైర్మెన్ వనమా మేనల్లుడు కొత్వాల శ్రీనివాసరావు రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పాల్వంచలోని కొత్వాల నివాసంలో విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని పేదలకు న్యాయం జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కొత్వాల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరడం సొంతగూటికి రావడమేనని అన్నారు. ఆయనకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు గెలుపునకు సహకరిస్తానని మీరందరూ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు కూనంనేని గెలిపించుకోవాల్సిన అవసరం ఆయన గెలిస్తేనే అభివృద్ధి అవుతుందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా, పీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రంగారావు, జానీ, జానకి రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)లోకి 100 కుటుంబాలు చేరిక

- పేదల కోసం పోరాడే పార్టీని ఆదరించండి : మచ్చా, ఏజే

నవతెలంగాణ-భద్రాచలంరూరల్

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది పోరాటాల పార్టీ సీపీఐ(ఎం)కి ప్రజల్లో అంతకంతకు ఆదరణ పెరుగుతుంది. బీఆర్ఎస్, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ విధానాలను చూసి విసుగెత్తుతున్న ప్రజలు సీపీఐ(ఎం) పార్టీలో భారీగా చేరుతున్నారు. శనివారం పట్టణంలోని అశోక్ నగర్, కొత్త కాలనీ, భూపతి కాలనీలలో ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య పర్యటన సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన 100 కుటుంబాలు సీపీఐ(ఎం)లోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యతో పాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్‌లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మచ్చా, ఏజేలు మాట్లాడుతూ భద్రాచలం నియోజవర్గాని సమగ్ర అభివృద్ధి చేయాలంటే ప్రజలందరూ పోరాట పార్టీలవైపే ఉండాలని పిలుపునిచ్చారు. బూర్జువ పార్టీలు కార్యకర్తలను ఎన్నికల అప్పుడు వాడుకుని వదిలేసే తప్ప వారి సంక్షేమం కోసం ఏమాత్రం పట్టించుకోరని విమర్శించారు. కార్యకర్తలని కుటుంబ సభ్యుల చూసుకుంటే సీపీఐ(ఎం) కుటుంబంలోకి పేదలందరూ వచ్చి భాగస్వాములు అవ్వాలని కోరారు. భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాలకు నియోజవర్గంలో రోజురోజుకీ అంతకంతకు ఆదరణ పెరుగుతుందని ఈ ఎన్నికలలో కచ్చితంగా కారం పుల్లయ్య అసెంబ్లీలో అడుగు పెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐటీసీ నాయకులు రాయల రాములు, కాపుల లక్షణం ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరగా అశోక్ నగర్, కొత్త కాలనీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, బి.రమేష్, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరం వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రం శెట్టి వెంకట రామారావు, పట్టణ కమిటీ జీవనజ్యోతి, వస్తేల జ్యోతి, కుంజ శ్రీనివాస్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

-సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని కైకొండగూడెం, దానవాయిగూడెం, రామన్నపేట, జాన్‌బాద్‌తండా, దారేడు, ముత్యాల గూడెం, కామంచికల్లు గ్రామాల్లో శనివారం తమ్మినేని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ తరపున పారిశ్రామికవేత్తలు పోటీలో ఉన్నారని వారు గెలిస్తే కాంట్రాక్టులు కోసం పనిచేస్తారని తాను గెలిస్తే అట్టడుగు వర్గాల కోసం పనిచేస్తానని హామీనిచ్చారు. తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశానని తెలిపారు. గోదావరి జలాలను పాలేరులో కలిపేందుకు మహాప్రస్థానం పేరుతో 2003 సంవత్సరంలో 2400 కిలోమీటర్లు 100 రోజులపాటు సుదీర్ఘ పాదయాత్ర చేసిన చరిత్ర తనదని, ఎస్సీ,ఎస్టీ అభ్యున్నతి కోసం దళిత వాడల్లో సైకిల్ యాత్ర చేశానని, మహాజన పాదయాత్ర పేరుతో 4200 కిలోమీటర్లు రాష్ట్రం మొత్తం నడిచానని తెలిపారు. ప్రజలు చరిత్ర గల ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు పి.సంగయ్య, పెంటయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మురళి, వీరయ్య, మధు, నాగేశ్వరరావుపాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల పరిధిలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెరువు, ఏలువారుగూడెం, బీరోలు గ్రామాల్లో తమ్మినేని వీరభద్రం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే వారిని ప్రజలు ఆదరించాలన్నారు. ప్రజలు నాకు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగరేకుల నరసయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు, వేగినాటి వెంకట్రావు, నాగాటి సురేష్, వర్షపొంగు వీరన్న, పప్పుల ప్రసాద్, దాసరి మహేందర్, రెంటాల బాలస్వామి, చిగురుపాటి ఉపేందర్, గోపోజు రవి, దిండు మంగపతి, రామ్‌రెడ్డి కోడి లింగయ్య, సత్యం, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

'రెజొనెన్స్'లో ఎల్లో కలర్ డే వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం శ్రీనివాసనగర్ రెజొనెన్స్ పాఠశాలలో ఎల్లో డే దినోత్సవాన్ని ఎంతో సంబురంగా నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థి వారి దుస్తులు - అలంకరణ, వారి తరగతి గది, వస్తువులు అన్ని పసుపు వర్ణంతో నింపారు. పాఠశాల డైరెక్టర్స్ ఆర్‌వి.నాగేంద్ర కుమార్, నీలిమ మాట్లాడుతూ పసుపు గురించి చాలా విషయాలు విద్యార్థులకు వివరించారు.

బంగారు భవిష్యత్తు కోసం బీఎస్పీని గెలిపించండి

పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఖమ్మం



బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి అయిత గాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం వి.వెంకటాయపాలెం, వేపకుంట్ల, చిమ్మపూడి గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ ఒక్కసారి బహుజనులకు అవకాశం కల్పించాలని కోరారు. ఇంతకాలం అగ్రకుల పార్టీలకే అధికారం ఇచ్చారని, ఈసారి మాత్రం బహుజనులకు అవకాశం ఇవ్వాలని, ఏనుగు గుర్తుపైనా ఓటేసి తనను గెలిపించాలని కోరారు. సమన్యాయ పాలన, సామాజిక న్యాయం, ఆర్థిక అసమానతలు బహుజన సమాజ్ పార్టీకే సాధ్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో బహుజన్ సమాజ్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా శ్రీకాంత్‌ను గెలిపించండి

- సీఐటీయు ఆలిండియా ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు
- ఒక్క అవకాశం ఇవ్వండి..కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా
- సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్
- నిత్యం కార్మికుల సమస్యపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా శ్రీకాంత్‌కి ఓటేసి గెలిపించాలని సీఐటీయు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబు పిలుపునిచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వండి...కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా అని సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ తెలిపారు. నిత్యం కార్మికుల సమస్యపై పోరాడే సీపీఐ(ఎం)ని గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఖమ్మం త్రీ టౌన్‌లో సాయి కోల్డ్ స్టోరేజ్‌లో పార్టీ త్రీ టౌన్ కమిటీ అధ్వర్యంలో పార్టీ కార్యదర్శి భూక్యా శ్రీను అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబు మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైనా కార్మికుల, ప్రజా సమస్యలపై పోరాడారా అని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎంకి, యర్రా శ్రీకాంత్‌కి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశానని, అనేక నిర్బంధాలు, కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని తెలిపారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, తుడుం ప్రవీణ్, త్రీటౌన్ నాయకులు వాజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, బండారు వీరబాబు, పత్తిపాక నాగ సులోచన, మహమ్మద్ ఖాసిం, శీలం వీరబాబు, షేక్.మస్తాన్, బి.చౌదరి, అలివేలు, భూక్య.సుభద్ర, రంగు హనుమంతచారి, సోమవపూ సుధీర్, సారంగి పాపారావు, చీకటిమల శ్రీను, గబ్బెటి పుల్లయ్య, వేల్పుల నాగేశ్వరరావు, కందుల శ్రీధర్, పాశం సత్యనారాయణ, నాయిని నరసింహారావు, హెచ్.పీరయ్య, మేకల మల్లికార్జున్, పాశం సైదమ్మ, షేక్ అమీనా, బండారు సునీత, నల్లమాస వీరస్వామి, అక్కెనపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



c m y k